

# ఎగుమతులను ప్రొత్సహించడానికి ప్రణాళిక సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

16వ పేజీలో...




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 07, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు





**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే, కుల గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకుంది. ఎట్టకేలకు కులగనన సర్వే నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించి అసెంబ్లీలో చర్చించింది. రాజకీయరంగంలో రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్ద కాలంగా బీసీలు పోరాటం చేస్తున్నారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజకీయ పదవులకు పోటీ చేసేందుకు ఏ రాజకీయ పార్టీ సముచిత ప్రాధాన్యత కల్పించడం లేదని బీసీలు ఆందోళన చేపట్టారు. వివిధ పార్టీలలోని బీసీలంతా ఐక్యమై ఉద్యమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో బీసీ కులగనన చేసి తీరుతామని ఇచ్చిన హామీ ని నిలుపుకున్నారు.

# ఫలించిన బీసీల ఐక్యతారాగం



**కుల గణన చారిత్రాత్మకమంటున్న కాంగ్రెస్ శ్రేణులు**

**రాష్ట్రంలో బీసీలు 56 శాతం**

**ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం**

## బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ నిర్ణయం

అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీసీల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు అంటున్నారు. అందుకు నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, బిజెపి బీసీలకు 42 సీట్లు ఇస్తామని హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసురుతున్నారు. ఏ మేరకు అమలు అవుతుందో

2వ పేజీలో...



16వ పేజీలో...

## ఎస్‌టిపిల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించండి

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య డా. సత్య శారద**

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

ఎస్‌టిపిల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య డా. సత్య శారద అన్నారు. గురువారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయం లోని మినీ సమావేశమందిరంలో బల్దియా ఆధ్వర్యం లో " అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగు నీటి నిర్వహణ వ్యవస్థ, ఎస్ టీ పి ల ఏర్పాటు కోసం స్థలాల గుర్తింపు" పై అధికారులు, కన్సల్టెన్సీ లతో జరిగిన సమన్వయ సమావేశంలో పై ఎన్ కే బిల్డ్ కాన్ ప్రైవేటు లిమిటెడ్ కన్సల్టెంట్ ప్రతినిధుల చే ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో



2 లో..

## ఆయుష్ ఓపి వైద్య సేవలు ప్రారంభించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఆయుష్ ఓపి వైద్య సేవలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆయుష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్ వైద్య సిబ్బందితో వసతి సౌకర్యం, సిబ్బంది సర్దుబాటు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్ సేవలు ప్రారంభించాలని ఆదేశించారు. నర్సింగ్ కళాశాలకు సిబ్బంది సర్దుబాటు, ఫర్నిచర్, పరికరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నర్సింగ్ కళాశాలలో సీసీ కెమెరాలు,

# ములుగు జిల్లాలో.. విషాదం

## ఆత్మహత్యకు పాల్పడిన ఏఆర్ ఎస్ఐ

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలో పసర గ్రామం నందు కుటుంబ కలహాలతో తన సొంత ఇంట్లో ఆత్మహత్య కు పాల్పడ్డ ఏ,ఆర్. ఎస్సై సువర్ణపాక లక్ష్మీనర్స్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం లో ఏ ఆర్ ఎస్ఐగా పనిచేస్తున్న సువర్ణపాక లక్ష్మీ నర్సు(36) టీజీఎస్పీలో ఆర్ ఎస్ ఐ గా 15 బెటాలియన్ ప్రస్తుతం బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. స్వస్థలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం,మాణిక్యారం గ్రామం కాగా మృతుని భార్య టీచర్ వినోద మేడారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నది.



2 లో..

## ఫలించిన బీసీల ఐక్యతారాగం

(మొదటి పేజీ తరువాయి..)

విసురుతున్నారు. ఏ మేరకు అమలు అవు తుందో వేచి చూడాలి. సర్వే ప్రకారం రాష్ట్రంలో 56. 33 బీసీలు ఉన్నట్లు తేల్చారు. ఉన్న జనాభాలో సగభాగానికి పైగా బీసీలు ఉండ టంతో కాంగ్రెస్ కూడా ఎన్నికలలో సరి అయిన ప్రాధాన్యత కల్పించేందుకు అడుగులు వేస్తుంది. జరగబోయే స్థానిక సమరంలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రకారం సీట్లు కేటాయించకపోతే నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ముందు చూపుతో 42 శాతం సీట్లు ఇస్తామని తేల్చి చెప్పింది. చట్టపరం గా ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి. పార్టీ పరంగా ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీలు ఏ మేరకు పార్టీ పరంగా బీసీలకు సీట్లు ఇస్తారు జరగబోయే రాజకీయ పరిణామాలను గమనించాల్సిందే. కుల గణన జరగాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంటులో డిమాండ్ చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ పట్టించుకోలేదు. రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వము కుల గణన చేసి దేశ స్థాయిలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. 2014లో బీసీ జనాభా 51 శాతం ఉండగా సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ప్రస్తు తం బీసీ జనాభా 56.33 శాతానికి చేరుకుంది. ప్రతి సంవత్సరం బీసీ జనాభా పెరుగుతుంది. ఎస్సీలు 17.43 ఉండగా ఎస్టీలు 10.45 ఉన్నారు. బీసీలు 46.25 ఉండగా బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలు అంతా కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా 56.33 ఉన్నట్లు కుల గణనసర్వే నివేదిక తేల్చి చెప్పింది. దేశంలో 1931లో జరిగిన కులగణనవివరిది. ఆ తర్వాత నిర్వహించలేదు. బిసి ఎస్సి ఎస్టి బలహీన వర్గాల స్థితిగతులను మెరుగుపరిచేందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేపట్టి సంవత్సర కాలంలో పూర్తిగా వించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యత బీసీలకు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. బలహీన వర్గాలు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల కోసం ప్రణాళికలను రూపొందించి అమలు చేసే నిమిత్తం ఈ సర్వేను చేపట్టారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వారికి కూడా అందనున్నాయి. రాష్ట్రంలో 2024 నవంబర్ 6న సర్వే ప్రారంభించి అదే సంవత్సరం డిసెంబర్ 25 న పూర్తి చేశారు. అన్ని వర్గాల అభిప్రాయాలతో సర్వేను శాస్త్రీయమైన పద్ధతిలో చేశారు. ఏది ఏమైనప్పటికీ సర్వే తో బీసీలకు వివిధ రంగాలలో మరింత ప్రాధాన్యత పెరగనుంది. తాము చేసిన పోరాటానికి ఫలితం దక్కిందని బీసీలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకముందు కూడా ఐక్యతతో తమ సత్తా చూపిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఐక్యంగా ఉంది ఆదిపత్యాన్ని చాటుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నారు. ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఈనెల 15 తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కనిపిస్తుండడంతో ఉమ్మడి జిల్లాలోని గ్రామాల్లో ఎన్నికల హీట్ పెరుగుతుంది. రిజర్వేషన్లు తేలాల్సి ఉంది.

# 8న జనగామలో చిందుహక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం

### సమావేశాన్ని విజయవంతం చేయాలి

### సిహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గద్దం వెంకటేశ్వర్లు

**ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ముఖ్యకార్యకర్తల సమావేశం తేది.. 08.02.2025 శనివారం రోజున సమయం.. ఉదయం 11 గంటలకు స్థలం.. జనగాం జిల్లా కేంద్రం లో డాక్టర్ రాజమోళి గారి ఫంక్షన్ హాల్ గత 27 సంవత్సరాలనుండి సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగ సంక్షేమ రంగాల్లో జనాభా తమాషా ప్రకారం మన చిందు జాతి వాటా మనకు దక్కాలని చిందు హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌ శ్రీ గజవెల్లి గణపతి గారి నాయకత్వం లో గౌ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి సహాయ సహకారాలతో అలుపెరుగనిపోరాటాలు జరిగినాయి నిరంతర ఉద్యమ ఫలితంగా సుప్రీం కోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ ప్రభుత్వం 4 వ, తేదిన శాసనసభ శాసన మండలి లో యస్సీలను మూడు ఉప వర్గాలుగా వర్గీకరణ చేయడం జరిగింది. మన చిందు జాతి ప్రజలను మాదిగ లు ఉన్న రెండవ గ్రూప్ లో చేర్చడం జరిగింది. 9 శాతం రిజర్వేషన్ ను కల్పించారు 18 కులాలను చేర్చడం జరిగింది . ఏక సభ్య కమిషన్ రోస్టర్ పద్ధతిని కూడ కల్పించారు. ఇట్టి అంశాల పైన సమీక్షా సమావేశం 8 ఫిబ్రవరి 2025 శనివారం రోజున జనగాం లో నిర్వహించడం జరుగుతుంది కావున భవిష్యత్తు కార్యాచరణ కొరకు మీ సలహాలు సూచనలు ఇవ్వగలరని విజ్ఞప్తి జాతీయ రాష్ట్ర జిల్లా మండల కమిటీల నాయకులు, మేధావులు, కవులు కళాకారులూ ఉద్యోగులు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి. భవిష్యత్తు తరాలకు దిశా దశను ఈ సమావేశం నిర్దేశించాబోతుంది.

## తీన్మార్ మల్లన్న నీ చరిత్ర తెలుసు : వెంకట్‌రెడ్డి

**మంగపేట ఫిబ్రవరి6, ప్రభాత వార్త**



బీఆర్ఎస్ నీవు దొరల పాలనలో నీకు ఏమి జరిగిందో మర్చిపో పార్టీ లోకి పిలిచి పదవి ఇస్తే అన్నం పెట్టిన కాంగ్రెస్ పార్టీనే విమర్శి స్తావా అని. రెడ్డి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మాసిరెడ్డి వెం కటరెడ్డి అ న్నారు. గురు వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దొరల పాలన లో నీకు జరిగిన అన్యాయానికి ఆరోజు మాట్లాడలే గాని ఈరోజు నిన్ను చట్టసభలో కూర్చోపెట్టిన మా నాయకులు , పార్టీని విమర్శిస్తే ఊరుకోము వాళ్ళు ఇచ్చినా విమానాల్లో తిరుగుతూ మమ్ములని విమర్శిస్తే ఊరుకోము మా నాయకుడు మా పార్టీ బీసీ లకు పెద్దపీట వేసింది, కానీ నీ స్వలాభం కోసం నీ రాజకీయ మనుగడ కోసం ఈరోజు మా నాయకున్ని విమర్శించడ సరికాదు.

## చౌలం నరసింగరావు చిత్ర పటానికి పూలమాల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంగపేట ఫిబ్రవరి6, ప్రభాతవార్త**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచనల మేరకు మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు అన్న చౌలం నరసింహారావు ఇటీవల గుండెపోటుతో స్వర్గస్తులవ్వగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయ కులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## ఆయుష్ ఓపి వైద్య సేవలు ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మంచినీటి సరఫరాకు ఆర్ ఓ ప్లాంట్ తదితర సౌకర్యాల కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా, ఆయుష్ అధికారి తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి ఏఈ రవికిరణ్ రావు, డీఈఈ రాందేవ్ అగర్వాల్, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ హెబ్సీబా, ఆయుష్ జిల్లా ప్రోగ్రాం అధికారి లియో చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో.. విషాదం

(మొదటి పేజీ తరువాయి..)

వీరికి ఇద్దరు పిల్లలు ఉండగా గురువారం తెల్లవారుజామున తన సొంత ఇంట్లోనే కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్టు చెబుతున్న బంధువులు. సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ సిబ్బందితో దర్యాప్తు చేపట్టారు.

## కల్లుగీత కార్మికసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నర్మెట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**



కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను నర్మెట మండలశాఖ అధ్యక్షుడు గోపగోని యాదగిరి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతకార్మికుల సమస్యల సాధనకోసం సంఘటితంగా పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గొప్పగోని శ్రీధర్, ఉపాధ్యక్షులు జొన్నగాని శ్రీనివాస్, బండపల్లి శంకరయ్య, గొల్లపల్లి మురళి, చిలుపూరు, లింగాలఘనపూరు మండలాల అధ్యక్షులు గనగోని రమేష్, బసవగాని మహేందర్, జిల్లా నాయకులు జొన్నగాని కిష్టయ్య, బైరగోని వెంకటయ్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, గోపగోని స్వామి, సుదర్శనం యాదగిరి, రాకేష్, ముకుందం సత్తయ్య రేవంత్ కుమార్, కమలాకర్ లక్ష్మణ్, వెంకటయ్య, నరసింహులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**



లింగంపల్లి గ్రామంలో పసుల బిక్షపతి కూతురు సరస్వతి మరణించగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారి ఆదేశాలమేరకు దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు అందచేశారు. అదేవిధంగా పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధా రెడ్డి రూ.2016, మద్దికుంట రాజిరెడ్డి రూ.2వేలు ఆర్థిక సహాయం అందచేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.మల్లేశం, గ్రామశాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

# కాటారంలో ఘోర రోడ్డు ప్రమాదం..!

**-వ్యకి రెండు కాళ్లు నుజ్జునుజ్జయిన ఘటన**

**-ఆందోళన చేపట్టిన నాయకులు**

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రమైన ప్రధాన కూడలిలలో గురువారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనలో కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని సబ్‌స్టేషన్‌కు చెందిన తోట రవి అనే వ్యక్తికి రెండు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు కాటారం గ్రామ పంచాయతీ సబ్‌స్టేషన్‌పల్లెకు చెందిన తోట రవి అనే వ్యక్తి నిత్యావసరాల పసనుల నిమిత్తం కాటారం మండలకేంద్రంలోని ప్రదాన కూడలికి వచ్చి తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా సంఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఈక్రమంలో కాళేశ్వరం నుంచి హైదరాబాద్‌కు ఇసుక లోడుతో వెళుతున్న లారీ ఢీకొనడంతో తొట రవి రెండు కాళ్ల లారీ టైర్ల కిందపడి నుజ్జునుజ్జు అయ్యాయని పేర్కొన్నారు. కాటారం ప్రదాన కూడలిలలో అతి భయానకంగా జరిగిన దుర్ఘటన పట్ల స్థానికులు ఒకింత భయాందోళనకు గురయ్యారు. సంఘటన జరిగన నేపథ్యంలో ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. దీంతో వాహనాలు



ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇసుక లారీల రవాణా పట్ల నాయకులు భగ్గుమన్నారు. ఈప్రాంతంలో ఇసుక లారీల రవాణా మూలంగా అనేకమంది ప్రాణాలు కోల్పోయారని, కొంతమంది ప్రమాదాల భారీన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు. బాధితుడికి న్యాయం చేకూరేవిధంగా ఎస్సై హామీ ఇచ్చినప్పటికినీ ధర్నా, రాస్తారోకోను తీవ్రంగా కొనసాగించారు. జిల్లా కేంద్రం నుంచి టిజిఎండిసీ అధికారు స్పష్టమైన హహీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జరుగుతున్నా సంఘటనల దృష్ట్యా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ టిజీఎండిసీ అధికారులతో సంఘటన జరిగిన విషయాన్ని చరవాణీలో తెలియజేశారు. కాగా



స్థానిక ఎస్సై సమక్షంలో బాధితుడికి నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు చేపడుతామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ధర్నా చేపడుతున్న నాయకులు ఆందోళనను విరమించారు. ఇది ఇలా ఉండగా తీవ్ర గాయాలపాలైన తోట రవి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు, బంధువులు తెలుపడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవి కుదుట పడేందు కు మానవతామూర్థులు పెద్ద ఎత్తున దాతృత్వం విరాళాలు అందించాలని చీమల రాజు సోషల్ మీడియా వేదికగా పిలుపునివ్వడంతో తోచిన మేరకు పలువురు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్, రామిళ్ల కిరణ్, చీమల వంశీ, వూర వెంకటేశ్వర రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## కుటుంబ కలహాలతో ఏ.ఆర్.ఎస్.ఐ ఆత్మహత్య

*గోవిందరావుపేట ప్రభాతవార్తగోవిందరావుపేట*



మండలంలో పసర గ్రామం నందు కుటుంబ కలహాల తో తన సొంత ఇంట్లో ఆత్మహత్య కు పాల్పడ్డ ఏ,ఆర్. ఎస్సై సువర్ణపాక లక్ష్మీ నర్స్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం లో ఏ ఆర్ ఎస్ఐగా పనిచేస్తున్న సువర్ణపాక లక్ష్మీ నర్సు(38)స్వస్థలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం,మాణిక్యారం గ్రామం కాగా మృతుని భార్య టీచర్ వినోద మేడారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నది. భార్య భర్తల మధ్య మూడు రోజుల నుంచి గొడవ జరగడంతో భార్యని కొట్టడంతో వెళ్లిపోయినది, వీరికి ఇద్దరు పిల్లలు ఉండగా గురువారం తెల్లవారుజామున తన సొంత ఇంట్లోనే కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్టు చెబుతున్న బంధువులు చుట్టుపక్కల ప్రజలు తెలిపారు.సంఘటన స్థలాని కి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ సిబ్బందితో దర్యాప్తు చేపట్టారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయాలపాలైన పుల్లూరు కర్ణాకర్ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు మృతుని బందువులు తెలిపారు. జనవరి 25న కర్ణాకర్ టూవిలర్‌పై వరంగల్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో ధర్మారం వద్ద బండికి కుక్క అడ్డు రావడంతో తప్పించబోయి చెట్టుకు డీకొట్టాడు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్ నీమ్స్ ఆసుపత్రికి తరళించారు. చికిత్స పొందుతూ మృతిచెందడంతో తల్లిదండ్రులు బందువులు దు:ఖసాగరంలో మునిగారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం

*నడికూడ, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:*



నడకూడ మండలం రాయవర్తి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిశేకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీ సమావేశాల్లో చట్ట బద్ధత కల్పిస్తూ తీర్మాణం ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిశేకం చేశారు. నడికూడ మండల సమన్వయ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, రాయవర్తి గ్రామ కమిటి అధ్యక్షుడు మారం దేవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గాదె శంకరయ్య, కదారి సమ్మయ్య, పిఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ వెలుమల్ల సురెందర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్ల రమేష్, నారగాని శ్రీని వాస్, కోటి, వెంకటస్వామి, సీనియర్ నాయకులు సుదర్శన్, రాజు, ప్రసాద్, సారయ్య, చంద్రమోళి పాల్గొన్నారు.

## హలో మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమము వాయిదా

**బొంకూరి కార్తీక్ ఎంఆర్పిఎస్ నాయకులు**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొంకూర్ కార్తీక్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు 30 ఏళ్ల చరిత్ర ఏబిసిడిల వర్గీకరణ పోరాటంలో మందకృష్ణ మాదిగ చేస్తున్న చేస్తున్న ఉద్యమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరావడం ఆనందదాయకమని ఈ సందర్భంగా అన్నారు వారు మాట్లాడుతూ . హైదరాబాదులోని తాజ్ కృష్ణ గ్రాండ్ హోటల్ మంద కృష్ణ మాదిగను కలిసి విషయాలు చర్చించామని మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం, వర్గీకరణ కు ఆమోదం తెలపడం శుభపరిణామం అని అన్నారు నేడు వేల గొంతులు లక్షల డబ్బుల ప్రదర్శన వాయిదా పడిన సందర్భంగా మాదిగ కులస్తులు ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని మీడియా ద్వారా ఆయన వివరించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ మైస ప్రశాంత్ మాదిగ గడిపే నాగరాజు మాదిగ పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పించండి:

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**సెగ్రిగేషన్ కంపోస్ట్ యూనిట్ల పరిశీలన**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*



తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. వరంగల్ లోని మున్సిపల్ గెస్ట్ హౌస్ లో నిర్వహిస్తున్న సెగ్రిగేషన్ (తడి పొడి చెత్త ను వేరు చేయడం) కంపోస్టు యూనిట్లను కమీషనర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తం గా సమగ్ర సానిటేషన్ విధానాలను అవలంబించడానికి ప్రయోగాత్మకంగా హన్మకొండ పరిధి లో 6 ,49 డివిజన్ లను ఎంపిక చేసి అట్టి డివిజన్ లలో వేరు గా చెత్త సేకరణ చేయడం అలా సేకరించిన తడి చెత్త ను మున్సిపల్ గెస్ట్ హౌస్ యందు కంపోస్టు యూనిట్ కు చేర్చడం దానిని ఎరువుగా మార్చడం తో పాటు పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని ఇట్టి ప్రక్రియ రెండు డివిజన్ లలో విజయవంతం ఐతే బల్దియా వ్యాప్తం గా అన్ని డివిజన్ లలో అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్వైజర్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు గోల్కొండ శ్రీనివాస్, శ్యామ్ రాజ్, అనిల్ సంపత్ రెడ్డి, నిరంజన్ వెంకన్న తోపాటు ఐటిసి ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల బకాయి అమానుషం

**కార్పొరేట్ సంస్థల అభివృద్ధికి మోడీ మొగ్గు**

**సమగ్ర సర్వేలు ప్రజల ముందు పెట్టాలి:**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

ఉపాధి హామీ పనుల బకాయిలను చెల్లించకపోవడం ఆమానుషమని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రోజున కొత్తకొండ వీరభద్ర ఉత్సవ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్త ను పరామర్శించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంపేదల అభివృద్ధికి వ్యతిరేక పని కార్పొరేట్ సంస్థల అభివృద్ధికి మొగ్గు చూపుతున్నారని అన్నారు. ప్రధాని మోడీ హిందుత్వ ఎజెండాతో ఇతర మతాలను రెండో శ్రేనుగా కొనసాగిస్తూ ప్రజల మధ్య రెచ్చగొట్టే విధంగా తన విధానాలను కొనసాగిస్తూ లౌకిక ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తున్నారని అన్నారు. చిరు ఉద్యోగులైన అంగన్వాడి ఆశా కార్యకర్తల బకాయిలను చెల్లించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను మొండిచేయి చూపించారని రైతు భరోసా రైతాంగానికి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో బీసీ జనాభా జన గణన సర్వేను విడుదల చేసి సమాచారాన్ని ప్రజల ముందు పెట్టి అపోహలను దూరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదర్శ్ శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు రాములు, కర్రే లక్ష్మణ్ రైతు సంఘం నాయకులు కొంగల రామచంద్ర రెడ్డి ఆదరి రమేష్ సంజీవరెడ్డి కుమారస్వామి రవి రాజయ్య పాల్గొన్నారు






# బిసీలకు అన్యాయం చేసేందుకు కుట్ర..!

**-ముస్లీం బిసీలు ఎక్కడి నుండి వచ్చారు..?**
**-ఓబిసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసల రాజేంద్రప్రసాద్**

కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

ముస్లీం బిసీలు ఎక్కడి నుండి వచ్చారని ఓబిసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసల రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలో బిజేపి ముఖ్య కార్యకర్తల సమావేశం బిజేపి మండల అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బిసీ డిక్లరేషన్ సభ నిర్వహించిందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బిసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇప్పటికి సంవత్సరం గడిచిందన్నారు. రాష్ట్రంలో 3కోట్ల70లక్షల మంది జనాభా ఉండగా, బిసీల జనాభా కోటి 64లక్షల 9వేలు ఉన్నట్లు చెప్పారు. 10శాతం ఉన్న ఓసీల జనాభా 15.89లక్షలు పెరిగిందని, ఇది ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. అసెంబ్లీలో బిసీ కులగణనపై బిజేపి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్‌ను మాట్లాడనీయకుండా కాంగ్రెస్ మంత్రులు అడ్డుపడ్డారని అన్నారు. రాష్ట్రంలో మొత్తం ముస్లీం మైనారిటీల జనాభా 12.56శాతమని, అందులో 10శాతం బిసీల్లో చూపిస్తున్నారని



అన్నారు. బిసీలు పాలనకు పనికరారని, రెడ్లే పాలకులవుతారని, బిసీలకు పాలించే అర్హతలేదని, వారు స్థానానికి చేరుకోలేరంటూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసీలకు 42శాతం సీట్లు ఇస్తామని, ఇతర పార్టీల్లో కల్పిస్తారా అని ప్రశ్నించే రేవంత్ రెడ్డికి అసలు బిసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. బిసీలకు 50శాతం రిజర్వేషన్లు ఇస్తామని కనీసం ప్రకటించడం లేదు ఎందుకన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కాపాడుకునేందుకే ఓసీల జనాభా 15.89లక్షలుగా చూపెట్టారని అన్నారు. బిసీ, ఎస్సీ, ఎస్టీ జనాభా తగ్గించిందని, అదే సమయంలో ఓసీల జనాభా 15.89లక్షలు పెరిగిందన్నారని ఇది ఎలా సాధ్యమన్నారు. బిసీలకు రిజర్వేషన్లు తగ్గించి వారికి అనేక రంగాల్లో అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ముస్లీం బిసీలు ఎక్కడి నుండి వచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గానికి మాత్రమే మేలుచేసేలా బిసీలను అణగదొక్కే కుట్ర చేస్తుందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 12లక్షలు ఆదాయం ఉన్నవారికి ఆదాయ పన్ను మినహాయించారని, అందులో అధికంగా ఉన్నది బిసీలేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బిసీ మంత్రులు ముఖ్యమంత్రికి భజన చేస్తున్నారన్నారు. మంత్రి పదవిని కాపాడుకోవడంపైనే వారి దృష్టాంతా బిసీల సంక్షేమం గురించి వారికి శ్రద్ధ లేదన్నారు. కులగణన సర్వేతో బిసీలకు లాభం జరిగేది లేదన్నారు. కేవలం కులగణనపతో కాంగ్రెస్ పార్టీ దేశంలో రాజకీయంగా లబ్ది పొందాలనే ఆలోచన తప్పితే బిసీలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి వారికి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసీలను మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొందపెట్టడం ఖాయమన్నారు. ఓట్ల కోసం బిసీలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే రోజుల్లో బిజేపి పార్టీ ఓబిసీ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్, ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల కార్యదర్శి బొంతల రవీందర్ ముదిరాజ్, నాయకులు ఇంజాపూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపర్తి రమేష్ తీవ్రంగా గాయపడగా అతని తండ్రి కొండపర్తి సమ్మయ్య చారి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఈమేరకు సమ్మయ్య చారి చిత్రపటానికి పుట్ట మధు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ కాటారం మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, ఉపాధ్యక్షులు పూర వెంకటేశ్వర రావు, మండల లక్ష్మారెడ్డి, బాసాని రవి, పొట్ల ఎల్లయ్య, జక్కు శ్రవణ్, వంగల రాజేంద్రచారి, తైనేని సతీష్, చీమల వంశీ, కాటారపు రాజమొగిలి, మేడిగడ్డ దుర్గారావు, చకినాల ప్రశాంత్, అట్టెం పోచయ్య, ఎండి సిరాజ్, ఎండి మున్నా, గంట సమ్మయ్య, పోడేటి లింగయ్య, రాజు పటేల్, బొడ్డు సుధాకర్, రామిళ్ల రాజు, జాగిరి అచన్, మంతుర్తి రాజకుమార్, అనుమల రమేష్, బోడ తిరుపతి, చందా శ్రీనివాస్, ఒలపు శ్రీనివాస్, బొడ్డు మధూకర్ తదితరులు ఉన్నారు.

## సోలార్ యూనిట్ కోసం రైతులు సబ్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలి

**-కాటారం విద్యుత్ ఏడిఈ నాగరాజు**

కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని కాటారం గ్రామంలో భూములు ఉన్న రైతులు ప్రభుత్వం అందించే సోలార్ విద్యుత్ యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు గురువారం తెలిపారు. ఇందుకు గాను రైతులు పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఎలంక్ట్రిసిటీ బిల్, కిసాన్ క్రెడిట్ కార్డు జిరాక్స్ ప్రతులతో కాటారం సబ్‌స్టేషన్‌కు తీసుకు రావాలని తెలిపారు. కేవలం కాటారం గ్రామానికి సంబంధించి భూములు కలిగిన రైతులకు మాత్రమే ఇట్టి సోలార్ యూనిట్‌పై నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులైన రైతులు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాగా గురువారం కాటారం గ్రామంలో గురువారం సబ్ డివిజనల్ సబ్ ఇంజనీర్ చందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్, పలిమెల సబ్ ఇంజనీర్ కుమార్, లైన్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కాంత్, లైన్‌మెన్ వి.చంద్రమౌళి, మహేష్ తదితరులు ఉన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు తాడిచర్ల విద్యార్థుల ఎంపిక

మల్హర్ రావు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న తాడిచర్ల గ్రామానికి చెందిన బోయిని సిరిచందన మరియు పోలోజు వర్షిని అనే ఇద్దరూ విద్యార్థినులు నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు పొందడం జరుగుతుందని వారు వివరించారు. ఈ సందర్భంగా స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ ఎగ్జామ్ లో విద్యార్థి విజయం సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాడిచెర్లభూపాలపల్లి రహదారికి మోక్షం ఎప్పుడు

మల్హర్ రావు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో గురువారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ.తాజొద్దీన్ మాట్లాడుతూ మా నాయకుడు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధుకర్ తన హయాంలో మండల ప్రజల చిరకాల వాంఛ అయిన తాడిచర్ల నుండి కిషన్ రావు పల్లె మీదుగా భూపాలపల్లి వరకు రహదారి నిర్మాణం కోసం ఎంతో కృషి చేసి మంథని నుండి తాడిచేర్ల వరకు రోడ్డు, మానేరు పై వంతెన నిర్మించి కిషన్ రావు పల్లి వరకు రోడ్డు పూర్తి చేసి ఫారెస్ట్ అనుమతులు తీసుకురావడం జరిగిందని రోడ్డు నిర్మాణం చేపడుదాం అనే లోపు ఎలక్షన్లు రావడం జరిగిందని ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత శాసన సభ్యులు,మంత్రి వర్యులు భూపాలపల్లి రహదారి నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రజలను నమ్మించి వాళ్ళ ఓట్లతో గెలిచి మంత్రి పదవిలో కొనసాగుతున్న ఇప్పటికీ 14నెలలు గడుస్తున్న తమ హామీని నెరవేర్చకుండా ప్రజలను ఎంత కాలం మోసం చేస్తారని వారు ప్రశ్నించారు.ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మాజీ శాసన సభ్యులు పుట్ట మధు కు పేరు వస్తదనే దురుద్దేశంతో ఇంకా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారు అని విమర్శించారు. సుమారు 5కోట్ల రూపాయలు వెచ్చించి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీ అబద్దపు వాగ్దానాలను ప్రజాక్షేత్రంలో ఎక్కడికక్కడ ఎండకడతాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,మాజీ సర్పంచ్ సుంకరి సత్తయ్య,మాజీ ఎంపీటీసీ రావుల కల్పన,గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు,నారా రమేష్ నాయకులు మల్క రాజేశ్వరరావు,నారా సమ్మయ్య,బొంతల రమేశ్, మల్క కిషన్,కామ శంకర్,తిక్క వినయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఉక్కు పరిశ్రమ సాధించే వరకు పోరాటం ఆగదు

**-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య**

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర విభజనలో ఇచ్చిన బయ్యారం ఉక్కుపరిశ్రమ హామి సాధించే వరకు తమ పోరాటం ఆగదని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. గురువారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేకం అని కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని మండిపడ్డారు. ఎరువుల రాయితీలో 16,900 కోట్లు, ఆహార భద్రతా రాయితీలలో 14,454కోట్లు, గ్రామీణ ప్రాంతాల విద్యుత్ రాయితీలలో 9910కోట్లు, గ్రామీణాభివృద్ధి రాయితీలలో 50518కోట్లు, ఆవాస యోజన గృహనిర్మాణ పథకంలో 293కోట్లు, పట్టణాభివృద్ధిలో 4835కోట్లు తగ్గించారని అన్నారు. ఉపాధిహామి పథకంలో 30కోట్ల మంది పనిచేస్తుండగా వారికి 15కోట్ల జాబ్‌కార్డులు ఉన్నాయని 2.50లక్షల కోట్ల నిధులు అవసరం ఉండగా కేవలం 86వేల కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విడిపోయే క్రమంలో వెనుకబడిన తెలంగాణ అభివృద్ధికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. బయ్యారంలో ఉక్కు సహజ వనరులలో నాణ్యత లేదని కేంద్రప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. రాబోయే కాలంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం సిపిఎం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, అలువాల వీరన్న, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్‌లు పాల్గొన్నారు.

# గడువులోగా పనులు పూర్తి చేయాలి

**అదనపు డిఆర్డిఓ శ్రీనివాసరావు**

*పరకాల ఫిబ్రవరి 6 (ప్రభాత వార్త )*



నిర్ణీత గడువులోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ రావు అన్నారు. ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి, పెంచికలపేట, ఆత్మకూరు, నీరుకుళ్ళ, కామారం గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న నర్సరీ పనులను, కామారం గ్రామంలో లక్ష రూపాయలతో ఎలగొండ రాజు నిర్మిస్తున్న పశువుల పాక, 3 లక్షల రూపాయలతో మూల ప్రసాద్ వ్యవసాయ భూమిలో నిర్మిస్తున్న ఫారంపాండ్, పెంచికలపేట గ్రామంలో 1.10 లక్షలతో ఎగితే రాజయ్య చేపట్టిన నిమ్మ తోటను హన్మకొండ జిల్లా అదనపు డిఆర్డిఓ శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు డిఆర్డిఓ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్ట ప్రకారం రైతులు వ్యక్తిగత పనులు చేసుకునే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. మార్చి 2025 వరకు టార్గెట్ ప్రకారం పూర్తి చేయాల్సిన పనులు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి, అదనపు ప్రోగ్రాం అధికారి డి రాజిరెడ్డి, డిటిసి శ్రీధర్, ఈసీ రాము, టిఏలు శ్రీధర్, సురేష్, సుధాకర్, కార్యదర్శు లు అనూష, లావణ్య, బుచ్చిరెడ్డి, శ్వేత, జితేందర్ రెడ్డి, సిఓలు రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చార్ సౌ బీస్ పార్టీగా మారింది

*పరకాల ఫిబ్రవరి 6( ప్రభాత వార్త )*



తెలంగాణ రాష్ట్రంలో 420 హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ చార్ సౌ బీస్ పార్టీగా మారిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. గురువారం హన్మకొండలోని ఆయన నివాసంలో సంగెం,గీసుగొండ, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులతో సమావేశయ్యారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీల మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ నే కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలపై ప్రజలు గుర్రుగా ఉన్నారని అన్నారు ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికిరెప్పల కాపాడుకుంటనని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను, అక్రమాలను గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక టిఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నారని తెలిపారు .కెసిఆర్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి రూ. లక్ష 116 రూపాయలు ఇస్తే . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో వాటితో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ఒక్క కళ్యాణ లక్ష్మి కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం చిన్న భిన్నం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలి

*ఫిబ్రవరి 6, ప్రభాతవార్త బాలసముద్రం*



:ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆర్టీసీ వరంగల్ రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఎం శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి, జి.ఎస్ పాణి, యు ఆర్ కృష్ణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించక పోవడం తో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె నోటీస్ ఇచ్చామని జేఏసీ రాష్ట్ర నాయకులు వి కే స్వామి, ఏ మురళి, బి ఎన్ చారి లు అన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు పట్టించుకోక పోవడంతో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేశామని, అయినా ప్రభుత్వ స్పందించకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో సమ్మె నోటీస్ ఇచ్చామని అన్నారు. మహాలక్ష్మి పథకం అమల్లో ఆర్టీసీ కార్మికులు అనేక ఇబ్బందులను తట్టుకొని ప్రభుత్వ పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకమును విజయవంతంగా అమలు చేస్తున్నామని జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు అన్నారు. మహాలక్ష్మి పథకం అమలకు తగినన్ని బస్సులు లేకపోయినా, తగినంత సిబ్బంది లేకపోయినా అధిక పనిభారంతో ప్రభుత్వ పథకం ను చిత్తశుద్ధి అమలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపి వెంటనే చర్చలు ద్వారా సమస్యలు పరిష్కరించి సమ్మె నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు ఎం శ్రీనివాస్, సిహెచ్ ఏక స్వామి, జి.ఎస్ పాణి, యు ఆర్ కృష్ణ లు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నవగ్రహ పున:ప్రతిష్ట పూజలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి.

*శాయంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:*



శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో 6,7 తేదీలలో నిర్వహిస్తున్న ఆదిత్యాది నవగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆహ్వానం మేరకు గురువారం మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు గండ్ర జ్యోతి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, గ్రామ ప్రజలు ఆనందంగా ఆదిత్యాది నవగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ భక్తి భావన పెంచుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి, రెడ్డి సంఘ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, పత్తిపాక గ్రామ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, గాజె రాజేందర్, యూత్ అధ్యక్షుడు మారపల్లి మోహన్, గోవిందపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసి శ్రావణ్ కుమార్, అరకిల్ల ప్రసాద్, కరణ్ బాబు, కిష్టయ్య, పల్లెబోయిన రామరాజు, బండ నారాయణరెడ్డి, గజ్జి రాజు, కుసుమ రమేష్, పోతుగంటి సుభాష్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ల పై ప్రత్యేక ఫోకస్ పెట్టిన వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*ఫిబ్రవరి 6, ప్రభాతవార్త బాలసముద్రం*



:ఆర్టీసీ డ్రైవర్ల పై వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను ప్రత్యేక ఫోకస్ పెట్టిన పెట్టారు. రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఆర్టీసీ డ్రైవర్లు, అద్దె బస్సుల డ్రైవర్లు, ఎలక్ట్రికల్ బస్సుల డ్రైవర్ల కు ప్రత్యేక క్లాసులు పెట్టి సేఫ్టీ డ్రైవింగ్ కు సంబంధించిన విషయాలను తనదైన శైలిలో వారికి ప్రతిరోజు కొంతమందికి డ్రైవర్లకు క్లాసులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండాలని, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, ప్రతి రోజు కొంత వ్యాయామం చేయాలని, కుటుంబ సభ్యులతో మంచిగా ఉండాలని, విధి నిర్వహణలో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా విధులు నిర్వహించాలని వారికి హితబోధ చేస్తున్నారు. అంతేకాక వారికోసం ప్రత్యేకంగా రీజియన్ లో ఉన్న తొమ్మిది డిపోలలో ప్రతి డిపో కి ఒక సేఫ్టీ వార్డెన్ నియమించారు. ఆ సేఫ్టీ వార్డెన్ లు ఆ డిపోలో ఉన్న డ్రైవర్ ల యొక్క బాగోగులు, ఆరోగ్య విషయాలు, కుటుంబ విషయాలు లోతుగా అధ్యయనం చేసి తగు సూచనలు ఇస్తున్నారు. డ్రైవర్లు ఎటువంటి యాక్సిడెంట్లు చేయకుండా డ్రైవింగ్ చేసే విధంగా మంచి సలహాలు సూచనలు సేఫ్టీ వార్డెన్లు ఇస్తున్నారు. ఈ విధంగా ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయ భాను ఆర్టీసీ డ్రైవర్ల పై ప్రత్యేక ఫోకస్ పెట్టి వారి సమస్యలు పరిష్కరించడమే కాకుండా, వారు చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండి కుటుంబ సభ్యులతో మంచి సంబంధాలు మెరుగుపరచుకుంటూ ఆర్టీసీకి మంచి పేరు తేవాలని ప్రత్యేక క్లాసులు పెడుతున్నారు. రీజినల్ మేనేజర్ మంచి ఉద్దేశంతో మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు వరంగల్ రీజియన్ లోని డ్రైవర్ లు, వారి కుటుంబ సభ్యులు హర్షం వెలిబుచ్చుతున్నారు.






# నూతన మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

*పరకాల ఫిబ్రవరి 6( ప్రభాత వార్త )*



పరకాలమున్సిపల్ కార్యాలయంలో గురువారం నూతన మున్సిపల్ కమిషనర్ చెల్పూరి వెంకటేష్ ను పట్టణ కాంగ్రెస్ నేతలు సన్మానించారు. ఇటీవల బాధ్యతలు తీసుక 'న్న కమిషనర్ ను మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు. పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు.

# అన్ని వర్గాలకు సముచిత న్యాయం

*పరకాల ఫిబ్రవరి 6 (ప్రభాత వార్త )*

అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేసిన కేంద్ర బడ్జెట్ అని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అన్నారు. గురువారం పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకంచేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాలుగా అందరికీ ఆమోదయోగ్యమైనటువంటి బీద, మధ్యతరగతి ప్రజల కోసం వారి బాగు కోసం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని రాష్ట్రాలకు సరి సమానమైన అభివృద్ధి చేసి చూపిస్తున్నారన్నారు. ఆర్థిక మంత్రి దేశంలో ఉన్న రైతులకు, భారీ పరిశ్రమల పెట్టుబడిదారులకు, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల పెట్టుబడిదారులకు, వ్యాపారస్తులకు, ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగస్తులకు మేలు జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కాసగాని రాజకుమార్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్ రాష్ట్ర నాయకుడు దేవనూరి మేఘనాథ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, బిజెపి మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, నాయకులు ఎర్ర రామన్న, కుక్కల విజయ్ సంఘ పురుషోత్తం, మార్త రాజభద్రయ్య, మిడిదొడ్డి నరేష్, భాస్కరాచారి, బండి రవి, వీర్ల సమ్మయ్య, నాగెల్లి రంజిత్, పాలకుర్తి తిరుపతి, బూత్ అధ్యక్షులు దామ సతీష్, బీరం రాజిరెడ్డి మేకల ప్రవీణ్ సాదా మధుకర్, ఉడుత చిరంజీవి ,పల్లెబోయిన భద్రయ్య, కానుగుల గోపినాథ్, దుబాసి కృష్ణ ప్రసాద్, సంగీత, గాజుల రంజిత్, మెంతుల సురేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనలు నడిపితే కఠిన చర్యలు.

*శాయంపేట,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*

: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ట్రైనింగ్ ఎస్సై రామ్మోహన్ అన్నారు. శాయంపేట మండలం మందారిపేట గ్రామంలో వాహనదారులకు ఖ్రీడంక్ అండ్ డ్రైవ్ఖిపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్సై మాట్లాడుతూ.. వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. సురక్షితంగా వాహనదారులు గమ్యాన్ని చేరుకోవాలని, వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని, లేనట్లయితే తగిన జరిమానా విధిస్తామని ట్రైనింగ్ ఎస్సై రామ్మోహన్ ద్విచక్ర వాహనదారులకి సూచించారు. అతివేగంతో వాహనం నడిపొద్దని, త్రిబుల్ రైడ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరితో పాటు ఏఎస్ఐ కుమారస్వామి, ఖలీద్ ,నవీన్ ఉన్నారు

# ఐనవోలులో చోరీ

*ఐనవోలు,ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఓ వ్యక్తి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగత నానికి పాల్పడ్డారని ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ గురువారం తెలిపా రు. ఎస్సై తెలిపిన కథనం మేరకు మండల కేంద్రానికి చెందిన పెండ్లి జైపాల్ ఇంట్లో బుధవారం ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రెండు తులాల బంగారం చైన్, మాటీలు, 40 తు లాల వెండి పట్టీలు, రూ,5 వేల న గదును దొంగిలించినట్లు పేర్కొన్నా రు. బాధితుడి ఫిర్యాదు మేరకు క్లూ స్ టీంతో కలిసి నేర స్థలాన్ని పరిశీ లించి దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలి పారు.

# బాధితులకు అండగా భరోసా

## కిషోర్ కుమార్, డీఎస్పీ డిసిఆర్బి

**ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మహిళా భద్రత లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది మహిళలు యువతులు మరియు వృద్ధులు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు అత్యాచారాలు వంటి సమస్యలకు సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ భరోసా కేంద్రాలు బాధితులకు వన్ స్టాప్ సొల్యూషన్ గా పనిచేస్తున్నాయి. మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో ధైర్యాన్ని పెంపొందించేందుకు భరోసా కల్పించే దిశగా ములుగు జిల్లా కేంద్రంలోనూ భరోసా కేంద్రం 0602 2024న ఏర్పాటు చేయబడింది. ఈ కేంద్రం శ్రీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ములుగు జిల్లా గారి పర్యవేక్షణలో డీఎస్పీ డిసిఆర్బి ములుగు గారి ఆధ్వర్యంలో విజయవంతంగా సేవలు అందిస్తోంది సంబంధిత కేసుల పరిష్కారంతో పాటు సమర్థవంతమైన సేవలను అందించడంలో ఈ భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తుంది మానసిక చికిత్స కౌన్సిలింగ్ మెడికల్ లీగల్ మరియు ప్రాసిక్యూషన్ సేవలను బాధితులకు అందిస్తుంది. ఈ కేంద్రం ఏర్పడిన గత సంవత్సర కాలం నుండి రేప్ కేసుల బాధితులకు పోక్సో



కేసులలో సంబంధిత బాధితులకు ఆర్థిక సహాయం అందించింది. కొన్ని సంఘటనల్లో ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేని మహిళ బాధితులకు భరోసా అసిస్టెంట్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భరోసా సెంటర్ ములుగు వార్షికోత్సవం సందర్భంగా నోడల్ ఆఫీసర్ ఈ కిషోర్ కుమార్ డి.ఎస్.పి డిసిఆర్బి ములుగు గారు మాట్లాడుతూ ములుగు జిల్లాలో భరోసా సెంటర్ ఇన్చార్జ్ ఆఫీసర్ శ్రీమతి ఎం స్రవంతి ఎస్ఐ గారు మరియు సెంటర్ కోఆర్డినేటర్ జె అనుష గారు మరియు వారి సిబ్బంది వివిధ అవగాహన సదస్సులు నిర్వహిస్తూ యువతులకు మహిళలకు అవగాహన కల్పిస్తున్నారని పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# వార్త కథనానికి స్పందన...

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త,*





**ఈ నీరు తాగేదెట్లా సారు..** అనే కథనం వార్త దినపత్రికలో గురువారం ప్రచురితమైన సంగతి పాఠకులకు విధితమే... వెంకటాపురం (నూగురు) మండలం కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయానికి అతి దగ్గరలో మురుగు కాలువలో ఉన్న మంచినీటి కుళాయి దుస్థితిపై వచ్చిన ఈ కథనం పై ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక అధికారులు ఆగమేఘాల మీద మంచినీటి నల్లా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. డ్రైనేజ్ వ్యవస్థ లేక సమీప ఇండ్లలో నుండి బయటికి వస్తున్న వ్యర్థ నీటి పారుదలకు రోడ్డుకి ఇరువైపులా కాలువలను శుభ్రం చేశారు.నిత్యం మురికి నీటితో సహవాసం చేస్తున్న స్థానిక ప్రజలు, పారిశుధ్యం పై అధికారులు చేపట్టిన చర్యలపై కొంత ఊపిరి పీల్చుకున్నారు. నీరు మొత్తం వీధి రోడ్డు పైకి రావడంతో పాద చారులు నడవడానికి పడుతున్న ఇబ్బంది కొంత తప్పిందని అన్నారు. తూతూ మంత్రపు చర్యలు కాకుండా మురికి నీటి వ్యవస్థకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేయాలని ఉన్నత స్థాయి అధికారులను కోరుతున్నారు.సమస్యని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన ప్రభాత వార్త ను స్థానిక ప్రజలు అభినందించారు

# విద్యుత్తుతో వన్యప్రాణులను హతమార్చడం నేరం..

### ఎస్సై కొప్పుల తిరుపతిరావు.

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాతవార్త,** పంట పొలాల్లో,అటవీ సమీప గ్రామాల్లో విద్యుత్ ఆధారంగా ఇనుప వైర్లు ఏర్పాటుచేసి అటవీ జంతులను హతమారుస్తున్న ఘటనలపై వెంకటాపురం(నూగురు) పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిత పురం గ్రామంలో కార్డాన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. గ్రామస్తులకు కరెంటు ఉచ్చులు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి చేసారు. పంట రక్షణ కోసం లేదా పందులు వేట కోసం విద్యుత్ తీగలు (కరెంటు ఉచ్చులు) అమర్చడం వలన



మనుషులు ప్రాణాలు కోల్పోయి,తీవ్ర గాయాల పాలయిన సంఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు.అందుచేత ప్రజలు పంట పొలాల వద్ద, నీటి లభ్యత ప్రాంతాల వద్ద విద్యుత్ తీగలు (కరెంటు ఉచ్చులు) అమర్చోద్దని,అమర్చిన వారి పై105 బిఎన్ఎస్, సెక్షన్ 135 ఎలక్ట్రిసిటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# నాగేశ్వరరావు మృతికి సంతాపం తెలిపిన లక్ష్మణ్ బాబు

### మృతుడి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** కన్నాయిగూడెం మండలంలో బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వరరావు అనే రైతు గ్రామ సభలో లిస్టులో పేరు రాలేదని పురుగుల మందు తాగడం జరిగింది అనంతరం వారిని ములుగు హాస్పిటల్ పంపగా అక్కడి నుంచి హనుమ కొండ ప్రైవేట్ హాస్పిటల్కు పంపగా అతను చికిత్స పొందుతూ ఈరోజు మరణించడం జరిగింది. అది





తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కుమ్మరి నాగేశ్వరరావు చని పోయుటకు చింతిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలపడం జరిగింది. లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా దీన్ని రాజకీయం చేయ కుండా ప్రభుత్వం. చనిపోయిన నాగేశ్వరరావు కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని మరియు వారి కుటుంబ సభ్యులకు ఎవరికైనా ఒకరికి గవర్నమెంట్. ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.

# కుంటల మరమ్మతుకు 25 లక్షల 65 వేలు మంజూరు

### కాంతాలవారి కుంటకు రూ .13 లక్షలు 10 వేలు

### సామర్ల లింగయ్య కుంటం కు రూపాయలు 12 లక్షల 55 వేలు

**ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని రెండు కుంటల మరమ్మతుకు గాని ప్రభుత్వం 25 లక్షల 65 వేలు మంజూరు చేసినట్లు తెలిసింది. గత సంవత్సరం కురిసిన వర్షాలకు వెంకటాపూర్ మండల కేంద్రంలోని కాంతల వారి కుంట, రామంజపూర్ గ్రామంలోని సామర్ల లింగయ్య కుంట లు తెగిపోయాయి. చెరువుకున్న మత్తడి తెగిపోవడంతో రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో నీటిపారుదల శాఖ డి ఈ పాడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత ఏఈ లు కుంటల మరమ్మతుగాను ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించగా నిధులు మంజూరైనట్లు సమాచారం. సామర్ల లింగయ్య కుంటకు రూపాయలు 12 లక్షల 55 వేలు, కాంతాల వారికుంటకు 13 లక్షల పదివేలు మంజూ రయ్యాయి. వీలైనంత త్వరలో టెక్నికల్ సాంక్షన్ పూర్తిచేసి అగ్రిమెంట్ చేసి టెండర్లకు అధికారులు పిలిచేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.



# ములుగు వార్త

# వృద్ధుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న భూక్య జంపన్న

### 11వ విడతలు 44 మందికి కంటి ఆపరేషన్లు

**ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకుని ములుగు జిల్లా కేంద్రానికి చేరుకున్న ప్రజలు సోమవారం రోజున భూక్య జంపన్న ఆధ్వర్యంలో 11వ విడత భాగంగా ఉచిత బీపీ షుగర్, కంటి ఆపరేషన్ లకు 44 మంది కంటి ఆపరేషన్కు ఎన్ని కయ్యారు. వారిని హైదరాబాద్ తీసుకువెళ్లి ఉచిత కంటి ఆపరేషన్ చేపించు కొని ఈరోజు కంటి ఆపేరేషన్ విజయవంతంగా చేయించి ములుగు చేర్చడం జరిగింది.ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకున్న పేదలు వృద్ధులు మాట్లాడుతూ ఇంటి పెద్ద కొడుకు వలే మాకు హైదరాబాద్ తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి మాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా,రూపాయి ఖర్చు లేకుండా, మమ్మల్ని సురక్షితంగా చేర్చిన భూక్య జంపన్న గారికి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు 11 విడుదలుగా ఉచిత కంటి శిబిరాలు జరగగా అందులో దాదాపు 7వేల పైచిలుకు మందికి ఓపి చూడగా, అందులో వెయ్యి మంది పైచిలుకు వృద్ధులు, పేద ప్రజలు ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకున్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన మాజీ సర్పంచులు

*ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :*



హైదరాబాదులోని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ని ములుగు జిల్లా సర్పంచ్ పెండింగు బిల్లులపై మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్రావు ని కలవడం జరిగింది. దీనిపై మాజీ మంత్రి వర్యులు తక్షణమే స్పందించిన మాజీ మంత్రివర్యులు మీ పెండింగ్ బిల్లుల కొరకు ప్రభుత్వంతోడు మాట్లాడి ఇప్పిస్తామని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు ములుగు మండల ఫోరం మాజీ అధ్యక్షులు శివతాండ సర్పంచ్ భూక్య పావ పవన్ కుమార్ మరియు రామ చంద్రపురం సర్పంచ్ హట్యార్ కల్పన రూప్ సింగ్ నాయక్ ముదు నూరు తండా సర్పంచ్ గుగులోత్ తిరుపతి నాయక్ మరియు సర్పంచ్ యాకూబ్నాయక్ మల్లంపల్లి సర్పంచ్ చంద కుమారస్వామి పాల్గొన్నారు.

# భద్రాచలం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రావుల నాని నియామకం...

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** భద్రాచలం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రావుల. నాని నియామకం జరిగింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ చైర్మన్ నాగరగిరి ప్రీతం గురు వారం అధికారికంగా ప్రక




టించారు. రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరగిరి ప్రీతం, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డబ్బేటి రమేష్ చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరియాల రవికుమార్, ములుగు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దాసరి సుధాకర్ సమక్షంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. డిసిసి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ సుదీర్ఘకాలం పార్టీకి పనిచేసినందుకు తగిన గుర్తింపు లభించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ వారిని ఎవర్ని విస్మరించదని తెలియజేసారు . భద్రాచలం నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు రావుల.నాని మాట్లాడుతూ భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరియాల రవి , ములుగు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దాసరి సుధాకర్, కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని అన్నారు.

# మినిజాతరకు సకల ఏర్పాట్లు! అధికారులు అప్రమత్తంగా ఉండాలి,

**సమన్వయంతో పనిచేస్తెనె సమస్య ఉండదు**

**జాతర విజయవంతానికి అందరు పాటుపడ్డాలె.**



**తాడ్వాయిప్రభాతవార్త(06ఫిబ్రవరి)** మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశాం. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మినీ జాతరను విజయవంతం చేయాలి.జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్. ఈ నెల 12 నుండి 15 వరకు మేడారం గ్రామం లో జరగనున్న మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మేడారం లో పలు శాఖల అధికారులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించిన అనంతరం గద్దెల ప్రాంతం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసు కోవాల్సిన చర్యలపై సంబంధిత అధి.కారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమ యాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని డిపిఓను ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు చేయడమే కాకుండా మ్యాట్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్క రించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్క రించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించ ˘నున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, డిపిఓ దేవరాజ్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పై వివక్ష




**ప్రభాతవార్త ఏటూరు నాగరం:** ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తెలంగాణ ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏటూనాగారం బస్టాండ్ సెంటర్లో మండల ప్రజా సంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ , తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, గీతా కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసి సంఘం. సంఘల నాయకులు హాజరైనారు ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ కు ఏ మాత్రం బడ్జెట్ కేటాయించకుండా సవితి తల్లి ప్రేమ చూపారని రాష్ట్రంలో బిజెపికి చెందిన 8 మంది పార్లమెంట్ సభ్యులు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏమి ప్రయోజనమని ఉన్నా కూడా లేనట్టేనని ఆంధ్రప్రదేశ్ కు మాత్రం ప్రభుత్వం నిలబడటానికి కారణమయ్యారు కాబట్టి వారికి మాత్రం బడ్జెట్ కేటాయించి తెలంగాణ పై ఇంత వివక్ష చూపడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసి ఎం.ఎస్.పి చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని పార్లమెంట్లో స్పష్టం చేసి రైతన్నలను నడ్డి విరిచి మార్కెట్ శక్తుల దోపిడీకి వదిలేసి. ఎరువులపై సబ్సిడీలో కోత పెట్టి ధరల పెరుగుదలకు కారణమవుతూ రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతూ. రుణమాఫీ ఊసే లేదని అదేవిధంగా ఉపాధి హామీ పనులకు రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటా యించాల్సింది పోయి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని దావూద్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు కార్మికులకు కనీస వేతనాల పెంపుదల కోసం గాని. ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గాని ఈ బడ్జెట్లో ఎలాంటి ప్రతిపాదనలు లేవుగాక లేవు గాని యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోడ్స్ ను అమలు జరపాలని సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదిస్తూ ఎన్నో పోరాటాలు మరియు అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచాలని పెట్టుబడిదారులు పదేపదే తహతహలాడుతున్నారని ప్రభుత్వాన్ని దావూద్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల జిల్లా ,మండల నాయకులు ఎండి యాకూబ్. బండారి నరసింహులు. బోట కృష్ణ. నాయిని కృష్ణ. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కే బాలు. డివిజన్ కమిటీ నెంబర్ గణేష్ .మండల అధ్యక్షుడు ధనుష్. తెలంగాణ ఆదివాసి గిరిజన సంగం ఎట్టి చలపతి పాల్గొన్నారు

# గుడికి చేరుకొని, దర్శనానికి సిద్ధంగా అమ్మవార్లు

**నేటి నుంచి అమ్మవార్ల దర్శనలు.**

**ఆలయ పూజారి ఈసం సమ్మ**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఫ్రూట్ ఫారం గ్రామం లో డప్పు చప్పుళ్ళు, శివశక్తి ఆట నుత్యాలతో, కొయ్యల నృత్యాలు, భక్తుల జయ జయ ద్వానాల నడుమ గురువారం ఉదయం 9 గంటల సమయంలో కుందేలు గుట్ట నుండి సారలమ్మ ను ఆలయ పూజారి ఈసం సమ్మయ్య అమ్మవారిని గద్దె పైకి తీసు కొచ్చామని తెలిపారు. బుధవారం నాడు ఆలయాన్ని శుద్ధిచేసి ముగ్గులతో అలం కరించినారు. మామిడి తోరణాలు గుడి ఆలయ సమీపంలో కట్టారు. ఎర్ర మన్నుతో అలికి ముగ్గులు వేశారు. పూజారులు అడవికి వెళ్లి వెదురు వనం ఆడరాలు తెచ్చి గద్దపై నిలిపారు. ఆడే రాలను పసుపు కుంకుమతో అలంకరించారు. ఏడు గంటల సమయంలో ఆలయ పూజారి ఈసం సమ్మయ్య నేతృత్వంలో పూజారుల బృందం లక్నవరం గుట్ట పైకి వెళ్లి అక్కడ సమ్మక్క రూపమైన కుంకుమ భరణి ఇతర పూజ సామగ్రిని శుద్ధిచేసి సమ్మయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి పూజ తంతు అంతా గోపంగా జరుగుతుందని, పూజారి తల్లి స్వరూపిణి తీసుకొని కిందికి వస్తున్నట్లు సంకేతం ఇస్తామని ఆయన అన్నారు. అనంతరం ఆదివాసి పూజారులు సాయంత్రం ఏడు గంటల దాకా ప్రత్యేక పూజలు చేశారు. సార్లమ్మ తల్లి రూపంలో ఆలయం నుంచి బయటకు వచ్చిన పూజారి సమ్మయ్య భక్తులు మొక్కలు సమర్పణ నడుమ కదిలారు. ప్రతి రెండేళ్లకోసారి జరుగుతున్న సమ్మక్క సాలమ్మ మినీ జాతర ఎంతో వైభవంగా ప్రారంభించినారు. బుధవారం నాడు తల్లులను పుదించడంతో ప్రారంభమైన మినీ జాతర బుధవారం సమ్మక్క సారలమ్మ తీసుకోవడంతో ప్రారంభించి శుక్రవారం నాడు తల్లులకు పూజలు నిర్వహించి శనివారంతో ముగియనున్నది. తల్లుల దర్శనార్థం కొరకు గ్రామంలోని ప్రజలు చుట్టుపక్కల ఉన్న మండలంలోని గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మినీ జాతరను వీక్షించి పూజలు చేసుకున్నారు. ఈ జాతరలో సమ్మక్క సారక్క తల్లుల పూజారి ఈశం సమ్మయ్య మరియు శివశక్తులు పాల్గొని నియమ నిష్టలతో తల్లులను ఎంతో ఘనంగా పూజించుకున్నారు. జరుగుతున్న జాతర సమయాన ఎలాంటి ఆవంచనియ సంఘటనలు జరగకుండా పసర పోలీసు శాఖ వారు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# నూతన దుస్తులు పంపిణీ

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాతవార్త,** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ, ఖమ్మం వారు వెంకటాపురం మండలంలోని జిల్లా కాలనీ ,టేకులబోరు, మంగవాయి, ముక్కునురుపాలెం, రామచంద్రపురం, మొర్రవానిగూడెం, ఆలూబక, బర్రెబొంద,ఎదిర గ్రామాలలోనీ జిఎస్ఎస్ చైల్డ్ కేర్ సెంటర్,800 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు,కొత్త వస్త్రాలను మొర్రవాని గూడెం జి యస్ యస్ చైల్డ్ కేర్ సెంటర్ లో పంచాయతీ కార్యదర్శి పాయం రాజకుమారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని అన్నారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను పిల్లల తల్లి తండ్రులు అభినందించారు.మారుమూల గిరిజన ప్రాంతాలలో పిల్లలకు ఫ్రీగా ట్యూషన్ చెప్పడం పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాట వేయడానికి గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు . ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ ఇంఛార్జిలు ముర్రం రాజేష్ , పున్నం ఆంజనేయులు, జయరాజు, సాధన స్వచ్ఛంద సంస్థ సిబ్బంది మురళీ కృష్ణరెడ్డి , సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గున్నారు.

# తాడ్వాయి రోడ్డుకు తు,తు మంత్రంగా మర మ్మత్తులు,,!!

కంటి తుడుపుగా పనులు చేసి వదిలేసె, పనులను పట్టించుకునె నాథుడే కరువాయె, తు తూ మంత్రంగా మరమ్మత్తులు, కోట్లనిధులుకొల్లగొట్టెపనులు

తాడ్వాయి ప్రభాతవార్త 05ఫిబ్రవరి) రోడ్డుపనులు తు తూ మంత్రంగా చేస్తున్నారని, పనులు బాగాలేవు, అని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మండలకేంద్రమైన తాడ్వాయిలోని ప్రధానరోడ్డు ఆయినందున ప్రయాణికిలకు సౌకర్యంగా ఉంటుందని ప్రభుత్వం రోడ్డువెడల్పు పనులను చేపట్టెందుకు 7,50 కోట్లను మంజూరిచేసింది. కానిరోడ్డుపనులు నాణ్యాతగా చేయక పోవడం మూలంగా ఇసుకలారీలు అధికలోడుతొ వెల్లుతున్నాయి. దీంతొ రోడ్డంతా పగుళ్ల తేలింది. చిన్నచిన్న వాహనాలు వెల్లితే బోల్తా పడుతున్నాయి.. ఈక్రమంలొ రోడ్డుమరమ్మత్తులు చేపట్టింది కాని ఆమరమ్మత్తులు తు ,తూ మంత్రంగా చేసి చేతులు దులిపేశాడు. బండ్లగాడిల వలె రోడ్డుమారింది. ప్రయాణికుల ప్రయాణానికి ప్రమాదకరంగా మారింది. రోడ్డుపైపడిన బండ్లగాడిలను ట్రాక్టర్లతొ చదును పనులు చేశారు. మళ్లీ రోడ్డుయథా తదంగా ఉందని విమర్సలు వస్తున్నాయి. రోడ్డుకు ఇరువైపుల గుంతలు పడితె మట్టిపోసి పూడ్చివేసెను. ఈరోడ్డుపనులు ఈవిధంగా ఏవిదంగా చేస్తున్నారనె పరశీలించుటకు, తనిఖీ కూడ చేయక పోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. హైవేరోడ్డు ఆయినందున రోడ్డుబాగోగులు చూసెవాళ్లే లేకపోవడంతొ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగ చేస్తున్నారు.



మండలం పరిదిలో పదునెనిమిది గ్రామపంచాయితీలు, వీటీలోని గ్రామాలప్రజలు ప్రతీరోజు ్రయయాణం చేస్తున్నారు. ఈరోడ్డివలన ప్రయణికులకు ఇబ్బందులె తప్ప సుఖప్రథ్రమైన ప్రయణం లేదంటున్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు వరం డ్రంక్ అండ్ డ్రైవ్

## ట్రాఫిక్ నియంత్రణ వదిలి డ్రంక్ అండ్ డ్రైవ్ కే ప్రాధాన్యం

## ఎంతటి వారైనా బ్రీత్ అనలైజర్‌కు భయపడాల్సిందే

## డ్రంక్ డ్రైవ్ కు సహకరించలేదనే నెపంతో అడ్వకేట్ పై దాడి

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

ఒకప్పుడు లా అండ్ ఆర్డర్ పోలీసులన్నా వారి చేతిలో ఉన్న గన్ ఉన్న అది చూసిన నేరస్థులతోపాటు సామాన్య జనం కూడా భయపడేవారు. కొత్తగా పోలీసు ఉద్యోగంలో లా అండ్ ఆర్డర్ డిపార్ట్మెంట్లో డ్యూటీ చేయాలనుకునేవారు.. పోలీస్ డిపార్ట్మెంట్లో మరో భాగమైన ట్రాఫిక్ పోలీసులు అంటే ఒక చులకన బావం ఉండేది కానీ ఇప్పుడు మొత్తం పరిస్థితి మారిపోయింది.. గత ప్రభుత్వంలో ట్రాఫిక్ పోలీసులకు వారి వేతనంలో 30 శాతం అదనంగా పెంచడం ట్రాఫిక్ లో డ్యూటీ చేస్తే నగరంలోనే ఉంటూ హెచ్ఆర్ఏ కూడా అదనంగా వస్తుడంతో ఇప్పుడు పోలీసులు ట్రాఫిక్ విభాగం వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు ట్రాఫిక్ లో డ్యూటీ కావాలంటే మరీ పెద్ద పెద్ద పైరవీలు కూడా చేసుకుని చేరుతున్నారు. ఇవన్నీ ప్రయోజనాలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పద్ధతి రావడంతో అదనంగా అనేక ప్రయోజనాలతో పాటు బ్రీత్ అనలైజర్ టెస్టులతో ప్రజలను హడ లెత్తుస్తున్నారు. ఇటీవల గంధం శివ అనే అడ్వకేట్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ కు సహకరిస్తలేదనే నెపంతో అతనిపై దాడి చేసి పిడిగుద్దులు కురిపించి మళ్లీ అతని పైనే తమ విధులకు ఆటంకం కల్పించాడని 132 కేసు నమోదు చేయడంతో ఒక్కసారిగా జిల్లాలోని అడ్వకేట్లు ఒకటై బుధవారం అదాలత్ జంక్షన్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడంతో హనుమకొండలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.



గురువారం నుండి నిరవధిక నిరసనలు చేయాలని అడ్వకేట్ సంఘాలు కార్యచరణ రూపొందిస్తున్నాయి. అడ్వకేటును ముందుగా ట్రాఫిక్ పోలీసులు ఆపినప్పుడు తమ బంధువు చనిపోయాడని అతని అంత్యక్రియలకు వెళ్లి వస్తున్నానని అవసరమైతే తన కారును హ్యాండ్ ఓవర్ చేసుకుంటే తెల్లవారి కోర్టులో జరిమానా కడతానని చెప్పిన వినకుండా బలవంతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ కు సహకరించలేదనే నెపంతో ట్రాఫిక్ పోలీసులు అడ్వకేట్ పై విచక్షణారహితంగా దాడి చేశారని లా అండ్ ఆర్డర్ పోలీసులు తీసుకోవలసిన చర్యలు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్నారని అడ్వకేట్ సంఘాలు ఆరోపిస్తున్నాయి.డ్రంక్ అండ్ డ్రైవ్ లో నిబంధనలు బేఖాతరు... ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించే ప్రదేశంలో తప్పనిసరిగా సీఐ లేదా ఎస్సై స్థాయి అధికారి పర్యవేక్షణలో జరగాలి. కానీ డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రదేశాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కానిస్టేబుళ్లు హోంగార్డులు, కూడా ఎక్కడబడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ ల పేరుతో శృతిమించుతున్న ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు తమ విధి నిర్వహణలో మొదటగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలి కానీ ట్రాఫిక్ నియంత్రణ గాలికి వదిలేసి ఉదయం నుండి రాత్రి వరకు రద్దీగా ఉన్న జంక్షన్ లలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు చేపడుతూ వీరే ట్రాఫిక్ జామ్ కావడానికి కారణం అవుతున్నారని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసు బాసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ల పై దృష్టి సారించాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

**పథకం ప్రకారం పోలీసులు అడ్వకేట్స్‌పై దాడి చేస్తున్నారు... తీగల జీవన్ గౌడ్, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ సభ్యులు**



గత కొన్ని రోజులుగా పథకం ప్రకారం పోలీసులు మా అడ్వకేట్ ల పై దాడులు చేస్తున్నారు. పోలీసులు చట్టాన్ని మొత్తం తమ చేతుల్లోకి తీసుకోవాలనే కుటిల ప్రయత్నంతో అడ్వకేట్లను టార్గెట్ చేస్తున్నారు. గంధం శివ అనే అడ్వకేట్ పై జరిగిన ఘటనలో తమ విధులకు ఆటంకం కల్పించారని 132 కేసు నమోదు చేయడం దారుణం. కేవలం విధులకు సహకరించకపోవడమే అయితే నా పైనే పోలీసులు దాడి చేశారని తిరిగి గంధం శివ పోలీసులకు దరఖాస్తు ఇస్తే ఇంతవరకు వారిపై కేసు పెట్టకపోవడం పలు అనుమానాలు తావిస్తోంది...

**అడ్వకేట్ మీద దాడి జరగలేదు... పోలీసులపైనే దుర్భాశ లాడారు.. వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ**



అడ్వకేట్ గంధం శివ మీద పోలీసులు దాడి చేసి కొట్టారనేది అవాస్తవం. డ్రంక్ అండ్ డ్రైవ్ కు సహకరించాలని మా పోలీసులు అడిగారని ఆయన సహకరించకపోగా తిరిగి మా పోలీసుల మీద అసభ్యకరమైన భాషతో దుర్భాషలాడారు. అడ్వకేట్ గా ఉండి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికాననే ఆత్మనూ న్యతా భావంతో పోలీసులపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. ఇంకా ఆ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చూడాలి డిఎంహెచ్ ఓ మధుసూదన్

## గణపురం ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

గణపురం ఫిబ్రవరి 06 ప్రభాతవార్త



ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చూడాలని డిఎంహెచ్ ఓ మధుసూదన్ అన్నారు. గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి లో ఫార్మసీ, ల్యాబ్, లేబర్ రూమ్, వార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులను నుపరామర్శించారు. వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు ఈ నెల 10 న ప్రారంభమయ్యే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలన్నారు. అనంతరం వైద్య అధికారిని అల్లూరి అనూషను ఆసుపత్రి నిర్వహణ విషయాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి అందరూ సహకరించాలిఈనెల 10న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నులిపురుగుల నివారణ దినోత్సవానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకరించాలని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని అనూష విజ్ఞప్తి చేశారు. గురువారం పాఠశాలల ఉపాధ్యాయ బృందం అంగన్వాడి, ఆస్పత్రి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో ఘనంగా ముగిసిన పోలీస్ క్రీడలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలు ఘనంగా ముగిశాయి. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు క్రీడలు జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్, నాలుగు రోజులపాటు జరిగాయి. ఈ క్రీడల్లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ఎస్పీ కిరణ్ ఖరే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూపాలపల్లి సబ్ డివిజన్, జిల్లా పోలీసు కార్యాలయ వింగ్ పోటీలను ప్రారంభించి, ఎస్పీ పాల్గొని, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. క్రికెట్ పోటీల్లో భూపాలపల్లి జట్టు విజేతగా నిలవగా, మొగుళ్ళపల్లి జట్టు రన్నరప్ గా నిలిచింది. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు ఎస్పీ బహుమతులు అందజేశారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే క్రీడల సక్సెస్ కృషి చేసిన పోలీసు అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లకు, వివిధ శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, రామచంద్రరావు మల్లేష్, వెంకటేశ్వరరావు, నగేష్, కిరణ్ రత్నం శ్రీకాంత్ జిల్లాలోని జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

## -జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ

మహబూబాబాద్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:



బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అన్నారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో బాలబాలికలు సమానమని, బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాన్ని అదిరోహించాలని ఆకాంక్షించారు. బాలికలు అన్ని వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, వారు లక్ష్యాన్ని నిర్ధేశించుకొని సాధన కొరకు కృషిచేయాలని, అధికారులంతా బాలికల అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని అన్నారు. కౌమారదశలో ఉన్న ఆడపిల్లలకు సరైన దిశానిర్ధేశం చేస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని ఆదేశించారు. ఆడపిల్లలపై ఇంకా కొన్నిచోట్ల జరిగే అఘాయిత్యాలు, భ్రూణహత్యలు, పిండ నిర్ధారణ పరీక్షలు, పూర్తిస్థాయిలో నిర్మూలించుటకు సమాజంలో అవగాహన కార్యక్రమాలు వస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, బిక్షాటన, హత్యాచారాలు, భ్రూణహత్యలు, అక్రమ దత్తత నిర్మూలించి బాలికల అభివృద్ధికి సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ జి.నాగవాణి, డిఈవో రవీందర్‌రెడ్డి,డియంహెచ్‌వో మురళిధర్, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, డిడబ్ల్యూఓ ధనమ్మ, డేవిడ్, అశోక్‌కుమార్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు నిలోఫర్, శిరీష, ఎల్లమ్మ, రాజ్యలక్ష్మి, లక్ష్మి, కమల, విజయలక్ష్మి, ఇందిరమ్మ, సఖి సెంటర్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాది నివారణకు కృషిచేయాలి

## -డియంహెచ్‌వో మురళిధర్

మహబూబాబాద్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:

జిల్లాలో క్షయవ్యాది నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉంటే తెమడ పరీక్ష చేయించాలని, ప్రతి నెల స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి క్షయ వ్యాదిగ్రస్తులను గుర్తించాలన్నారు. క్షయ వ్యాది ఉన్న వారు ఆరు నెలలు మందులు వాడితే వ్యాది నయం అవుతుందని, వ్యాది గ్రస్థులకు పౌష్టికాహారం కోసం ప్రతి నెల రూ.500అందజేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డకు బిసిజి వ్యాక్సిన్ టీకా వేయించాలని, ఆశా కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, కె.వి రాజు, హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ఈవో రామకృష్ణ, నీలిమశ్వేత, అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# బాలల హక్కుల పరిరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరం

## వరంగల్ పోలీస్ కమిషనరేట్

## అడిషనల్ డీసీపీ  ఎన్ రవి

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త



బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత భాగస్వామ్యం అవసరమని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ ఎన్ ,రవి అన్నారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి మాసంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం పై మరియు బాలల సంరక్షణ అనే అంశంపై సమీక్ష సమావేశం పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలు మరియు ఎన్జీవోల ప్రతినిధులతో హనుమకొండలోని భవన్ లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ మరియు ఎఫ్ ఎమ్ ఎమ్ సాంఘిక సేవ సంస్థ సంయుక్తంగా సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ రవి మాట్లాడుతూ సమాజంలో పోలీసు మరియు ఇతర ప్రభుత్వ శాఖలు బాలల సంరక్షణ కొరకు పనిచేసినా కూడా ఇంకా బాలల హక్కుల ఉల్లంఘన వివిధ రూపాల్లో సమాజంలో జరుగుతుందని బాలలను వారి అమాయకత్వాన్ని పేదరికాన్ని ఆసరా చేసుకుని కొందరు స్వార్థపరులు వాళ్ళని బాల కార్మికులుగా మార్చుతున్నారని అంతేగాక వాళ్లను వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలల హక్కుల పరిరక్షణలో బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని మరియు దీనికి అందరి భాగస్వామ్యం అవసరమని పిలుపునిచ్చారు. జనవరి2025 మాసంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో అందరూ ఐక్యంగా, సమన్వయంగా మంచి ఫలితాలు సాధించారని దీని ద్వారా 162 మంది పిల్లల్ని రెస్క్యూ చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. అయితే ఇంకా బాల కార్మికులను ఆయా సంస్థలలో, ఆయా పని పని ప్రదేశాలలో నియమించుకుంటున్నారని ఎవరైనా 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టుకున్నట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పోలీసు కేసులతో పాటు వారిని బైండోవర్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేగాక బాలల సంరక్షణ విషయంలో పోలీస్ కమిషనర్ సహకారంతో ప్రతి పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఇతర ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా గ్రామాలలో బాలల సంరక్షణ కొరకు అందరు కలిసి పనిచేయడానికి ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో డ్రగ్స్ ,గంజాయి లాంటి వాటి బారిన బాలలు పడకుండా ఉండడానికి జిల్లా స్థాయిలో వివిధ శాఖల అధికారులతో డ్రగ్స్ వ్యతిరేకంగా కమిటీని ఏర్పాటు చేసి పూర్తిగా అరికట్టే చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో జనవరి మంత్ ఆపరేషన్ స్మైల్ సాధించిన ఫలితాలను రానున్న రోజులలో బాలల సంరక్షణ కొరకు ఆచరించాల్సిన అంశాలను యాంటీ హ్యూమన్ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి ,వెంకన్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.




# ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

## గొర్రె మహేందర్

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రములో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొర్రె మహేందర్ ఆధ్వర్యములో రేవంత్ రెడ్డిని కలిసి ఏబిసిడిల వర్గీకరణ పై విషయాన్ని ప్రస్తావిస్తూ అమలు పరిచినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన స్వగృహంలో కలిసి కృతజ్ఞతలు తెలిపమాని ఈ సంధర్భంగా అన్నారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏబిసిడిల వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు బొకే శాలువతో సత్కరించమాని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం తో పాటు మండల కార్యదర్శి గొర్రె మహేందర్ వివిధ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

## గెలుపొందిన వారికి షీల్డ్ లు బహుకరణ

ప్రభాత వార్త ఏల్కతుర్తి



మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు గంగిశెట్టి మధురమ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టులు నిర్వహించగా పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించాగా అత్యధికంగా మార్పులు సాధించిన వారికి మెమోరియల్ తోపాటు సీల్డు అందజేసినట్లు వారన్నారు ఈ సందర్భంగా అనిత దేవి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికి తీయుటకు టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని ,అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత దేవి తో పాటు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) వి కీర్తన, ఈ శ్వేత బిందు, బి హనీ, ఎం అలేఖ్య కేజీబీవీ ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# చెరువుల నీళ్లను తోడేస్తున్నారు

## నష్టపడేది రైతులు లాభపడేది మత్స్యకారులు

ప్రబాత వార్త ఎల్కతుర్తి



మండలంలోని చింతలపల్లి ఇంద్రనగర్ తదితర గ్రామాలలో చాపల వేట కోసం మత్యుకారులు నీటిని పంపుల ద్వార నీటిని తోడేస్తున్న ఘటన చోటుచేసుకుంది... వివరాలకు వెళితే మత్స్యకారులు చాపల వేటల ద్వారా తమ అవసరాల కోసం వారేదో కుటుంబ సభ్యులు తవ్వినట్లుగా ప్రభుత్వము చెరువులను వీరికి కేటాయించినట్లుగా ఇష్టానుసారంగా చెరువుల కింద బ్రతికే భూమి యజమానులు నీటిని వృధా చేయకుండా భూగర్భం జలాశయం పెంచుకోవడం కోసం ప్రభుత్వాలు నానా ఇబ్బందులు పడతా ఉంటే చెరువులో ఉండే నీటిని వృధాగా పంపు చెట్ల ద్వారా నీటిని తొలగించడం ఏంటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక తాసిల్దార్ పోలీస్ సిబ్బంది కార్యదర్శి కల్పించుకొని నీటిని తొలగిస్తున్న మత్స్యకారులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ పంపాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రిపైఆనాయకుల అసంతృప్తి

## స్థానిక ఎన్నికల్లో గెలుపు మనదే

## అబద్ధపు హామీలతో కాంగ్రెస్

## మాజీ ఎమ్మెల్యే సతీష్

భీమదేవరపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

స్థానిక మంత్రిపై ఆ పార్టీ నాయకులు అసంతృప్తిగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు ఎద్దేవా చేశారు. గురువారం రోజున మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో ప్రైవేట్ సమావేశ మందిరంలో పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ హాజరై అనంతరం సతీష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అభివృద్ధి శూన్యమని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యే మంత్రిగా పదవి చేపట్టగానే సంతోషించిన మొదటి వ్యక్తి నేనే అని కానీ స్థానిక మంత్రి స్థానిక సమస్యలను పక్కనపెట్టి ఇలా వచ్చి అలా వెళ్లడం ప్రజల సమస్యలపై పట్టించుకోకపోవడంతో ఆ పార్టీ నాయకులే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం లో స్థానిక ఎమ్మెల్యేగా ఉండి పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ను అందజేశామని కానీ కాంగ్రెస్ పార్టీ వ్యక్తులకే సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. సమగ్ర సర్వే ద్వారా బీసీలకు న్యాయం చేసింది బిఆర్ఎస్ అని అన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో గెలుపు బి ఆర్ ఎస్ అని జోష్యం చెప్పారు. ప్రజా సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు ప్రజలకు అండగా ఉండాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవి ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ మాజీ ఎంపీపీ సంఘసంపత్ మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు షరీఫుద్దీన్ రాష్ట్ర మైనారిటీ నాయకులు నవాబు పాషా మాజీ ఎంపీటీసీ అప్పని పద్మ బిక్షపతి మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాజిరెడ్డి మండల యూత్ అధ్యక్షులు ఎర్రోజు వినయ్ గుడి కందుల రాజు గుడి కందుల పూర్ణచందర్ జక్కుల రాజు ఖండే సుధాకర్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

## టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు చావ రవి

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త

గత రెండు సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఓ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఓ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఒ, అన్ని మండలాలకు ఎంఈఒ పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ఆరేళ్లలో ఆదర్శవంతమైన నడవడిక కనబరిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు ,పెండెం రాజు, జిల్లా కార్యదర్శి మోజెస్ జిల్లా కమిటీ సభ్యులు రామ్మోహన్ ఆచారి, తావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు అందుబాటులోకి తేవాలి

–జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం చిల్పూర్ మండలం రాజవరంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.సిబ్బంది హాజరు రిజిస్టర్‌తో పాటు స్టాక్‌రిజిస్టర్‌ల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలను పెంపొందించేందుకు నిర్మించిన గదులను వినియోగించు కోవాలని కెజిబివి ప్రత్యేక అధికారి ప్రశాంతికి తెలిపారు. పాఠశాల మరమ్మతుల పనులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల గదుల కిటికీలు, తలుపుల పనులు త్వరగాపూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.వంటగదిని పరిశీలించి విద్యార్థుల భోజనం కొరకు వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షల సమయం సమీపించినందున విద్యార్థులు అందరూ హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. గణితంపై పట్టు సాధించేందుకు స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. వందశాతం ఫలితాలు సాధించాలన్నారు. వైద్య సౌకర్యాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుంటూ సమయానికి ఆహారం, నిద్ర అవసరమని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. తద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు.ఇతర వసతులపై కలెక్టర్‌ఆరా తీయగా త్రాగునీటికి, వినియోగానికి నీరు సరిపోవట్లేదని క్రీడావస్తువులు సరిపోనులేవని, డిజిటల్ తరగతుల ఎక్విప్మెంట్ రిపేర్ చేయించాలని కలెక్టర్ దృష్టికి తేగా వేసవి దృష్ట్యా బోర్‌లో భూగర్భజలాలు అడుగంటినందున నీరు తక్కువగా వస్తున్నదని స్పెషల్ ఆఫీసర్ వివరించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటివినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం చిల్పూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి రికార్డుల నిర్వాణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణిపెండెన్సీ, ఎమ్మెల్సీఎన్నికల ఏర్పాట్లు, ధ్రువీకరణ పత్రంల జారి పై అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్‌వెంట ఆర్టీవో డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి, ఎంపీడీవో వెంకన్న, తాసిల్దార్ సరస్వతి, డిటి రామారావు కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సహాయ ఉపకరణాల కోసం 230పైగా దరఖాస్తులు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :*




జిల్లాలోని అన్ని మండలాల నుంచి 230కిపైగా సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరంలో దరఖాస్తు చేసుకున్నట్లు జనగామ జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు దివ్యాంగుల అండ్ వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి ఫ్లోరెన్స్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆలింకో, హైదరాబాద్ వారి సహకారంతో దివ్యాంగులకు వయోవృద్ధులకు గురువారం రూమ్ నెంబర్ 6లో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ఈఎంపిక శిబిరానికి జనగాం రూరల్ మునిసిపాల్టీ, లింగాలఘనపూర్, తరిగొప్పుల, నర్మెట, బచ్చన్నపేట మండలాల దివ్యాంగులు వయోవృద్ధులు మొత్తం 80కిపైగా సహాయ ఉపకరణములు ఎంపిక శిబిరంలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలోని అన్ని మండలాల నుంచి 230కిపైగా సహాయ ఉపకరణములు ఎంపికశిబిరంలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, ఆలింకో కంపెనీ అధికారులు రష్మీ రంజన్ శెట్టి, రాజబాబు, అభిషేక్, అఖిలేష్, సిడిపిఓ రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రాజు, సదానందం, సుధాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆలింకో, హైదరాబాద్ వారి సహకారంతో దివ్యాంగులకు వయోవృద్ధులకు నేడు రూమ్ నెంబర్ 6, సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యము నందు సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరం నిర్వ హించడం జరిగింది.ఈ ఎంపిక శిబిరానికి జనగాం రూరల్ మునిసి పాల్టీ, లింగాలఘనపూర్, తరిగొప్పుల, నర్మెట, బచ్చన్నపేట మండలాల దివ్యాంగులు వయోవృద్ధులు మొత్తం 80కి పైగా సహాయ ఉపకరణములు ఎంపిక శిబిరంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది.జిల్లాలోని అన్ని మండలాల నుంచి 230కి పైగా సహాయ ఉపకరణములు ఎంపిక శిబిరంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, ఆలింకో కంపెనీ అధికారులు రష్మీ రంజన్ శెట్టి, రాజబాబు, అభిషేక్, అఖిలేష్, సిడిపిఓ రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రాజు, సదానందం, సుధాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాకేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానివరకు నాలుగులేన్ల రోడ్డు

–మండలకేంద్రాల నుంచి జిల్లాకేంద్రాలకు డబుల్‌లేన్ రోడ్డు

– రోడ్లవిస్తరణకు ప్రతిపాదనలు సమర్పించాలి

–రోడ్లు భవనాల ప్రత్యేకప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లాకేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానివరకు నాలుగులేన్ల రోడ్డు, అదేవిధంగా మండలకేంద్రాల నుంచి జిల్లాకేంద్రాలకు డబుల్‌లేన్‌ల రోడ్డు విస్తరించడం జరుగుతుందని, రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించాలని రోడ్లు భవనాల ప్రత్యేకప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల ప్రత్యేక ప్రధాన కారనయదర్శి వికాస్‌రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రోడ్డు నిర్మాణ అండ్ విస్తరణ వ్యవస్థపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రోడ్లు భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్రరాజధాని వరకు నాలుగు లైన్‌ల రోడ్డు, మండలకేంద్రాల నుంచి జిల్లా కేంద్రాల వరకు డబుల్ లైన్ రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు పంపించాలని అన్ని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. అలాగే జిల్లా స్థాయిలో ఈరోడ్ల విస్తరణకు కలెక్టర్ ఛైర్మన్‌గా, రోడ్ల నిర్మాణ ఏజెన్సీ నుంచి ఒకరు, ఈఈ ఒకరు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని తెలిపారు.

# జనగామ జిల్లాకేంద్రంలో పోలీసుల తనిఖీలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో పోలీసులు డ్రగ్ కంట్రోల్ టీంతో కలిసి గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ ఎస్ఐ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో డ్రగ్‌కంట్రోల్ టీం సభ్యులతో కలిసి డాగ్‌స్క్వాడ్ ద్వారా జనగామ పట్టణంలోని బస్టాండ్ పాన్‌షాపులతోపాటు అనుమానం ఉన్న ప్రదేశాలను విస్తృతంగా తనిఖీలు చేపటారు. అలాగే రైల్వేస్టేషన్‌లోని ప్రయాణికుల లగేజీలను ఆకస్మికంగా డ్రగ్ కంట్రోల్ టీంతోకలిసి తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాలలోపోలీసుల తనిఖీలతో ఆయా ప్రాంతాల ప్రజలు ఏం జరిగిందని ఒకింత ఆందోళనకు గురయ్యారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# చెరువులు నింపేదెప్పుడూ

– చెరువులు ఎండి గోసపడుతున్న అన్నదాతలు

– కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నీటిమూటలేనా..!?

– మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** జనగామ నియోజక వర్గంలో చెరువులను కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు ఎప్పుడు నింపుతారని మాజీ సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జనగామ నియోజకవర్గంలో చెరువులు నిండుగా ఉండి పంటలుగా సస్య శ్యామలంగా పండిరైతుల కన్నులలో ఆనందంనింపిన చరిత్రపోయి నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చెరువులు ఎండి భూగర్భ జలాలు అడుగంటి అన్నదాతలు పంటలు ఎండుతూ హరిగోసపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఆలేరు భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆప్రాంతంలోని చెరువులు నింపుతుంటే మనజనగామ నియోజకవర్గంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులను ఎండబెడుతుందని ఎద్దేవ చేశారు. బచ్చన్నపేట మండలంలోని పోచంపేట గ్రామశివారులోగల కొలనుపాక వాగు గత పదిరోజులుగా మత్తడి పోస్తుంది. బచ్చన్నపేట మండలంలోని ప్రతీచెరువు నీళ్ల లేకఎండుతున్నాయి. వీటికి కారణం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం చేతకాని తనం అని విమర్శలు చేశారు. గత పదిసంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న హాయంలో తాము జనగామ నియోజకవర్గంలోని ప్రతీచెరువుని దగ్గరుండి నింపామని ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఎండలు బాగా కొడుతున్న తరుణంలో మార్చి ఏప్రిల్ నెల వరకు పూర్తిగా పంటలకు నీళ్ల అందడం కష్టమవుతుందని రైతులకు చేతికి అందాల్సినపంట అందకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చెరువులు నింపే ప్రయత్నం చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. లేకపోతే జనగామ నియోజకవర్గం రైతుల తరఫున పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో నాల్గవ రోజు గురువారం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా సాగాయి. జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 496విద్యార్థులకు గాను 26 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా పరీక్షలకు 470మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు491మంది విద్యార్థులకు గాను 19 మంది విద్యార్థులు గైరాజరు కాగా, 472మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను డీఐఈవో కే.జితేందర్‌రెడ్డి జనగామలోని ప్రాక్టికల్ సెంటర్ సందర్శించగా, డెక్కుమెంబర్స్ పాలకుర్తి కొడకండ్ల సెంటర్స్‌ను తనిఖీచేయగా, ఫ్లైయింగ్ స్క్వాడ్ నర్మెట, స్టేషన్‌ఘన్పూర్ లోని ప్రాక్టికల్ సెంటర్స్‌ని ఆకస్మిక తనిఖీలు చేశారు.

# పేదింటి ఆడపడుచు పెళ్లికి ఆర్థికసాయం

*నర్మెట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రానికి చెందిన నిరుపేద దంపతులు పల్లెరాములు–ఎల్లమ్మ దంపతుల కూతురు అశ్విని వివాహం అనిల్‌తో నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ యూత్ తరుపున రూ.18,632లు ఆర్థికసాయం అందించగా, వాసవి ఫౌండేషన్ వారు పుస్తె, మట్టెలు, రైసింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎయిర్‌కూలర్, డాక్టర్ పగిడిపాటిరాజు క్వింటాల్ బియ్యం, కొలెపాక ప్రశాంత్, చింతకింది సురేష్, పులిసురేష్ లు ఒక్కొక్కరు రూ.3వేల చొప్పున ఆర్థికసహాయం అందించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తమ కూతురు వివాహానికి సహకరించిన దాతలు అందరికీ రాములు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.



## మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త)

మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిళిచర్ల సందీప్ అన్నారు. స్థానిక సిద్ధార్థ డిగ్రీ, పీజీ కాలేజీలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు మొగిళిచర్ల సందీప్ మాట్లాడుతూ మహనీయుల చరిత్రతో క్యాలెండర్ ముద్రించి మహనీయుల చరిత్రను ముందుకు తీసు కెళ్లడంతో మొదటి భాగంలో ఉంటుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానా లపై భవిష్యత్తులో నూతన సంవత్సర నిర్మాణం కోసం విద్యార్థులందరు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన నిధులను విడుదల చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదలకై ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. యూనివర్సిటీ విద్యను కార్పొరేట్ విద్యగా మార్చేందుకు పాలక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని ఇప్పటికైనా వారి తీరును మార్చుకొని విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు రమ్య, నందిని, రజిత, అమల, అఖిల, రమేష్, నరేష్, రవి, రాజు, ఎల్లన్న, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## మందకృష్ణ మాదిగను కలిసిన ఎంఆర్‌పిఎస్ వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం

నర్సంపేట, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త)



భారతదేశ అత్యున్నత పురస్కారం పొందిన మంద కృష్ణ మాదిగను ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పి జిల్లా ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం వరంగల్ జిల్లా ప్రతినిధి బృందంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, లక్ష డప్పుల వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన వాయిదా వేయడం జరిగింది. త్వరలో మళ్లీ మరో తేదిని ప్రకటిస్తామని త్వరగా వరంగల్ వరంగల్‌కు వెళ్లి ఉద్యమ కార్యచరణలో వేగవంతం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, కట్ల రాజశేఖర్‌మాదిగ, తడుగుల విజయ్‌మాదిత, చాతల్లా రమేష్‌మాదిగ, ఇనుముల పూర్ణయ్య, తామర కిషోర్, కొదూరి రాజు, చిన్నపెల్లి రవి, చిన్న పెల్లి రవి, రాజు, కిరణ్, నాని తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏలకు బ్యాంకు ఖాతాల్లో వేతనాలు వేయాలి

-బిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



**నల్లబెల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న ఐకెపి వీవోఏలకు వచ్చే గౌరవ వేతనం నేరుగా వీవో బ్యాంకు ఖాతాల్లో వేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో యూనియన్ మండల అధ్యక్షుడు కొలగాని రవి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా రమేష్ మాట్లాడుతూ గ్రామ సమైక్యలో ప్రతి మూడు నెలలకు ఒకసారి రెన్యూవల్ చేసే విధానాన్ని రద్దు చేయాలని వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని అనేక మంది వివోఏలు పని ఒత్తిడితో అనారోగ్యాలకు గురువుతూ మృతి పొందుతున్నారని కావున ఆరోగ్య బీమా ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన వీవోఏలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌరవ వేతనం కాకుండా నెలకు 26 వేల వేతనం ఇవ్వాలన్నారు. 2025-26 మార్చి బడ్జెట్లో ఆ విధంగా నిధులు కేటాయింపు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కరుణ, జిల్లా కోశాధికారి ఏకాంబరం, మండల గౌరవ సలహాదారులు ప్రసాద్, మండల కార్యదర్శి మమత, కోశాధికారి మహిపాల్, మండల నాయకులు మంజుల, అనసూయ, అజంతి, ఉమా, సంపత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది గంధం శివపై పోలీసుల దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

నర్సంపేట, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త)



పట్టణంలోని కోర్టులో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాది గంధం శివపై పోలీసులు అకారణంగా దాడి చేసి కొట్టారని అట్టి పోలీసులను వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి, కార్యదర్శి చిలువేరు కిరణ్‌కుమార్, ఏజీపీ కొడిదెల సంజయ్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు, తండ సారంగపాణి, తొగరు చెన్నారెడ్డి, దొంతి సాంబయ్య, మోటూరి రవి, ఠాకూర్ సునిత, అంబటి రాజ్‌కుమార్, జన్ను మహేందర్, కంసాని అవోక్, నాగుల రమేష్, కందకట్ల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. 50లక్షల65 వేల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొంచకుండా దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో 8మంది బిజెపి ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ఒరిగింది శూన్యమని గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామిని పరిపూర్ణంగా అమలు చేసే విధంగా బడ్జెట్ లేదని, ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి వివిధ తరగతులు, వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించే విధంగా పోరాడాలని ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 8న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసనలు తెలుపాలని ఆయన పిలుపునిచ్చారు.

## మల్లంపల్లి బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**దుగ్గొండి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఇట్టబోయిన స్వామిని ఎన్నుకున్నారు. మండలంలోని మల్లంపల్లి గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ సమావేశం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎరుకల బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కుక్కముడి రమేష్, వంగర ఎర్రయ్య, ప్రధాన కార్యదర్శి పెండ్లి మైపాల్, సహాయ కార్యదర్శి కజ్జోజుల రవి, ఎరుకల శోభన్‌బాబు, కోశాధికారి బూర్గుల దేవరాజ్, ప్రచార కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, పెండ్లి సాయివర్ధన్, కార్యవర్గ సభ్యులు పొన్నాల లచ్చిరెడ్డి, మునిగె కిషన్, మేర్గు బుచ్చయ్య, శ్రీపతి రవి, కుక్కముడి ప్రభాకర్, పులి బాబులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక మల్లంపల్లి క్లస్టర్ ఇంచార్జి, తోటకూరి రాజుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త)



మండలంలోని శంకరంతండా గ్రామ శివారు వాయిల్‌తండాలో మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపిపి జక్క అశోక్ పరామర్శించారు. తండాకు చెందిన జరుపుల మోతు మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి తండాకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట యాట సుధాకర్, బాబు, మోహన్, ప్రవీన్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**దుగ్గొండి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** మండలంలోని గుడ్డెల్లులపల్లి గ్రామానికి చెందిన మేకల రాజ్‌కుమార్ తండ్రి మేకల సాంబయ్య అనారోగ్యంతో మృతిచెందారు. బుదవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు, మండల యూత్ అధ్యక్షులు నగనబోయిన తిరుపతియాదవ్, జమలాపురం రాజేశ్వర్‌రావు, ఇటుకాల నగేష్, ఈదుల విజేందర్, చల్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## చెన్నారావుపేటలోనే ఉంటామని గ్రామస్తుల వినతి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** నర్సంపేటకు బదులుగా తాము చెన్నారావుపేట మండలంలోనే కొనసాగుతామని పాతముగ్దుంపురం గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నర్సంపేట ఆర్డీవో, ఎంపిడివోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే ఆ గ్రామపంచాయతీ చెన్నారావుపేట మండలంలోనే కొనసాగించారన్నారు. కాగా ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాల్లో తమ గ్రామాన్ని దూరంలో ఉన్నా గురిజాలలో కలుపడం సరికాదన్నారు. దీనిని గ్రామస్తులు పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెంతనే ఉన్నటువంటి చెన్నారావుపేట మండలంలోని గ్రామాన్ని పూర్తి స్థాయిలో కొనసాగేలా చూడాలని వారు పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సుంకరి సాంబయ్య, పోలెపల్లి బిక్షపతి, బషీర్, పోలెపల్లి రమేష్, బండారి సత్యం, మేకల సదయ్య, శంకేషి రంజిత్‌కుమార్, సమ్మయ్య, వీరస్వామి, తదితరులు ఉన్నారు.

## ఆశా వర్కర్లకు అవగాహన

*భూపాలపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త*



భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్రంలో ఆశ, ఏఎన్ఎం లకు మెడికల్ ఆఫీసర్ రోహిణి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ గురించి ఏ విధంగా ఉపయోగించుకోవాలో దానిలో ఉన్న అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా 108 సర్వీస్, 102 సర్వీస్, ఎన్ సి డి ప్రోగ్రాం షెడ్యూల్ అదేవిధంగా , నియో నటల్ సేవలు పార్థివ వాహనం సర్వీస్ కూడా ఉపయోగించుకోవాలని అవేర్నెస్ డెమో ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా ప్రజలందరూ ఈ ఉచిత గవర్నమెంట్ సర్వీసెస్ అంబులెన్స్లని వినియోగించుకోవాలని కోరారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ రవి రాథోడ్, ఆశా, ఏఎన్ఎమ్స్ మరియు 108 స్టాఫ్ ,102 పైలట్ రియాజ్ పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ పరిశీలన

*టేకుమట్ల ఫిబ్రవరి 06 ప్రభాత వార్త :*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి, పంగిడిపల్లి, ఆసి రెడ్డిపల్లి గ్రామాలలో ఎంపీఈవో సురేష్ వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ పరిశీలించారు. త్రాగునీటి ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఈరోజు పెద్దంపల్లి,పంగిడిపల్లి, ఆశిరెడ్డిపల్లి లో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరీష్ కుమార్ ,ఎంపీవో సురేష్ కుమార్ తో కలిసి ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఓహెచ్ఎస్ఆర్ పరిసరాలు తనిఖీ చేయడం,బల్క్ సప్లై వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. విలేజ్ పంప్ ఆపరేటర్ చే జరిగే క్లోరినేషన్ తనిఖీ చేసి గ్రామ పంచాయతీ లో ఉన్న హాండ్ పంపులు,బోర్లు, ఓపెన్వెల్స్ యొక్క స్థితిగతులు తెలుసుకొని వేసవి లో నీటి ఎద్దడి ఎదురుకునేందుకు అదనపు త్రాగునీటి వనరులు గుర్తించడం జరిగింది. గ్రామపంచాయతీ లో 7 రిజిస్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శిలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం

*చిట్యాల, ఫిబ్రవరి 6 ప్రభాత వార్త:*



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సి పల్ గోల్కొండ బిక్షపతి జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు కు ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ కిరణ్ కరే చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును అందుకున్నారు. విషయం తెలుసుకున్న పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంగి రవి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి నీ పాఠశాలలో పుష్పగుచ్చం అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా సంగి రవి మాట్లాడుతూ ప్రిన్సిపల్ బిక్షపతి విద్య అభివృద్ధితోపాటు, పాఠశాల, కళాశాల అభివృద్ధి కి కృషి చేసినట్లు చెప్పారు. ఇప్పటికే తన వృత్తిలో ఐదుసార్లు ఉత్తమ అవార్డుల ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రిన్సిపాల్ బిక్షపతి మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారపల్లి మల్లేష్, కన్నూరి రమేష్, కొలుగూరి సదానందం, సుంకరపల్లి భాస్కర్, దండ్రే రమేష్, సుంకరపల్లి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎమ్ఎమ్ఎస్‌లో మోడల్ విద్యార్థుల ప్రతిభ

*గణపురం ఫిబ్రవరి 06 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్(ఎన్ఎమ్ఎమ్ఎస్) స్కాలర్షిప్ కు గణపురం మోడల్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. 9వ తరగతి చదువుతున్న టి. రిషిత, ఏ శ్రీకృష్ణ లు మంచి ఉత్తీర్ణత సాధించి స్కాలర్ షిప్ సాధించారు. ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున ఎంపికైన విద్యార్థుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది. పాఠశాల నుండి ఎంపికైన ఇద్దరు విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## కీ .శే. ఏకు మల్లేష్. జ్ఞాపకార్థకంగా వంద డప్పులు బహుకరణ

**ఎం ఆర్ పి ఎస్,ఎం ఎస్ పి**

**జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమోళి మాదిగ**

*టేకుమట్ల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



టేకుమట్ల మండల కేంద్రంలో టేకుమట్ల ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో డప్పులు పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా భూపాలపల్లి జిల్లా ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి ఇంచార్జ్ అంబాల చంద్రమోళి మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమనికి హైదరాబాదులో జరగబోయే సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకులు అందరూ దళిత బిడ్డలందరూ ఈ సభకు ప్రతి ఒక్కరు డప్పు చేత పట్టుకొని అధిక సంఖ్యలో ఈ సభను ప్రపంచం తిలకించేలా సర్కారు దిగివచ్చి వర్గీకరణను అమలు చేసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ డప్పులు పంపిణి చేయడం జరిగింది. లావణ్య హాస్పిటల్ పిల్లల వైద్యులు ఏకు నవీన్ టేకుమట్ల మండలానికి వంద డప్పులు వారి తండ్రి కీర్తిశేషులు ఏకు మల్లేష్ జ్ఞాపకార్థం బహుకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి జిల్లా ఇన్చార్జ్ అంబాల చంద్రమోళి మాదిగ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎం వై ఎస్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య, ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎం ఎస్ పి మండల ప్రధానకార్యదర్శి అంబాల సారయ్య మాదిగ , ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు అక్కల భద్రయ్య మాదిగ, వెలిశాల ఎం ఆర్ పి ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బోయిని శ్రీకాంత్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ నాయకులు బోయిని రజినీకాంత్ మాదిగ టేకుమట్ల మండల ఎం ఆర్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ గ్రామ శాఖ అధ్యక్షుడిగా శ్రీనివాస్

*చిట్యాల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :*



విశ్వకర్మ చిట్యాల గ్రామ శాఖ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన చిలుముల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షు డు మొగులోజు భాగవతాచారి , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు రంగాచారి తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా కల్వచర్ల వీర బ్రహ్మం , ప్రధాన కార్యదర్శిగా శృంగారపు రామ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా చిలుముల రమణాచారి, సహాయ కార్యదర్శిగా కల్వచర్ల రాము, కోశాధికారిగా చిలుముల రాజేందర్, సలహాదారులుగా సత్యనారాయణ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిలుముల రాజమోళి, కోశాధికారి కల్వచర్ల కృష్ణ మూర్తి , యూత్ విశ్వబ్రాహ్మణ సంఘం మండల కార్యదర్శి మాటూరి ల వన్ బాబు, ఉప్పుల రాజేందర్, కల్వచర్ల యుగేందర్, చిలుముల రాజేష్, వేమూరి పరిపూర్ణాచారి, కల్వచర్ల కిషోర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*చిట్యాల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. బిసి కుల గణన ను చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేశారని, ఎస్సీల వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పర్లపల్లి కుమార్, టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, నాయకులు కొర్రి సాంబశివుడు, రామ్ రెడ్డి, ఆరేపల్లి మల్లయ్య, యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అల్లం రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు దూడపాక సురేష్, నరసింహ రాములు, సమ్మయ్య, నాగరాజు, మన్నెం శ్రీనివాస్, అశోక్, రవి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

*భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ విశ్వాస్ రెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కొత్త ట్రాన్స్ఫర్మర్స్ పెట్టడం మరియు పనుల దృశ్య ఉదయం 8:30 గంటల నుండి 11:00గంటల వరకు మంజూరునగర్, వెంకటేశ్వర కాలనీ, జీఎంఆర్ వెంచర్, బీసీ కాలనీ, వెంగల్ రావు వెంచర్, కుందూరుపల్లి, మాధవ రావు పల్లి మరియు 11:00గంటల నుండి 1:30 గంటల వరకు 5 ఇంక్లైన్ కమాన్ నుండి రిలయన్స్ పెట్రోల్ బంక్ వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## పతకాలు సాధించిన క్రీడాకారులకు అభినందన

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త*



ఈ నెల 3 వ తేది నుండి 5 వ తేది వరకు రాంచీ, ఝార్ఖండ్ లో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ క్యారమ్ టోర్నమెంట్ లో ఓవరాల్ టీమ్ చాంపియన్ షిప్ ని సింగరేణి టీమ్ కైవసం చేసుకుంది. అలాగే సింగిల్స్ లో విజేతగా ( సృజన్ రావు, ఎస్ఆర్పి) మరియు డబుల్స్ లో బి . శ్రీనివాస్ (భూపాలపల్లి) వీ. మల్లేష్ (బెల్లంపల్లి)రన్నరప్ గా నిలవడం జరిగింది. వీరిని సంస్థ సిఎండీ బలరాం నాయక్, ఇతర అధికారులు, భూపాలపల్లి జిఎం తి. రాజేశ్వర్ రెడ్డి,పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, టీమ్ మేనేజర్ పి. శ్రావణ్ కుమార్, టీమ్ అబ్జర్వర్ గి. శ్రీనివాస్ రావు అభినందించారు.

## ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలను విజయవంతం చేయండి

**నేరెళ్ల జోసెఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలో ని స్థానిక రావినారాయణరెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ నాయకులు జాతీయ సమావేశాల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ మాట్లాడుతూ హైదరాబాద్ ఫిబ్రవరి 9,10 తేదీల్లో నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరుగుతుంది.ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి హాజరువుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై మతతత్వ భావజాలాన్ని రుద్దడానికి ప్రయత్నిస్తుందని, విద్యను కాషాయీకరణ, ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు.అంబేద్కర్, భగత్ సింగ్, పెరియర్ మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల నుండి తొలగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం బడ్జెట్లో విద్య రంగానికి 15 నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్ లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం హాస్టల్లో అమలు చేయడం లేదని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో అ ఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని జోసెఫ్ హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు జక్కుల అనిరుద్,మొర్రే సాయి కృష్ణ, దొంతరబోయిన అజయ్, సురేంద్ర చారి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రోగుల పట్ల సేవా దృక్పథంతో నడుచుకోవాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



*మహబూబాబాద్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:* రోగుల పట్ల వైద్యులు సేవా దృక్పథంతో నడుచుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో నడిచే డిఈఐసి సేవలను తక్షణమే ప్రారంభించాలని, పిల్లలకు కావాల్సిన ఫిజియోథెరఫి, డెంటల్ తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలో డయాలసిస్ పేషంట్‌లకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, కమ్యూనిటి హెల్త్ సెంటర్ తొర్రూరులో డయాలసిస్ సెంటర్ మిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆసుపత్రి ఆర్‌ఎంఒ డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, సిబ్బంది ఉన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేతో పంట వివరాల నమోదు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:*



డిజిటల్ క్రాప్ సర్వేతో పక్కాగా పంట వివరాలు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని ముడుపుగల్ గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించారు. డిసిఎస్ యాప్ ద్వారా సర్వే నెంబరులో ఫొటో తీసి అప్‌లోడ్ చేయనున్నారన్నారు. క్షేత్రస్థాయిలో పంటపొలాలకు వెళ్లి 25మీటర్ల దూరంలో ఉండి మాత్రమే ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. సర్వే నిర్వహించాల్సిన రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు భూముల హద్దులతో కూడిన మ్యాపులను ధరణి పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, ఎఈవో బి.సాయిప్రకాష్‌లు ఉన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సందర్భంగా గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజినికాంత్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల ఆకాంక్ష నెరవేరిందని, కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర్యం తెచ్చిన పార్టీ అని, తెలంగాణ ఇచ్చిన పార్టీ అని, కుల గణన చేసిన పార్టీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురుగు రంగన్న, రవీందర్, కొర్ని అనిల్, వెంకన్న, వీరన్న, సురేష్, మధు, ప్రసాద్, హన్మంతు, నరేష్, శ్రీను, సుభాష్, దళపతి, అజయ్, అనిల్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చుక్క శ్రీచరణ్ మృతి తీరని లోటు

*మహబూబాబాద్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో శనిగపురం 9వ వార్డుకు చెందిన చుక్క శ్రీనివాస్ కుమారుడు డాక్టర్ చుక్క శ్రీచరణ్ హైద్రాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం వారి కుటుంబానికి తీరని లోటని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు. గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సినిమా సంగీత దర్శకులు బొంబాయి బోలె, రవి, మహిమదన్, కళ్యాణ్, మల్లేష్, బండ వెంకన్న, టీచర్, వీరస్వామి, గొర్రె చిట్టిబాబు, శంతన్ రామరాజు, అంబరీష, నాసర్, పాషాలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రస్థాయి బంజారా కల్చరల్ మీట్

*మరిపెడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:*



రాష్ట్రస్థాయి బంజారా కల్చరల్ మీట్ ప్రొగ్రాం గురువారం మండలకేంద్రంలోని సీతారాంపురం జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో ఎంఈవో అనితాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన ఆటపాటలు, నృత్యాలు అలరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ బంజారా జాతి కనుమరుగైపోతున్న తరుణంలో బంజారా సంస్కృతి సాంప్రదాయాలను, ఆహార అలవాట్లను, కుట్లు, అల్లికలను, వేషాధారణను పాటలను భావితరాలకు అందించే బాధ్యత బంజార సమాజానిదే అన్నారు. మీ ఉనికిని చాటుకునేందుకు ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జెండర్ కోఆర్డినేటర్ హజారి శిరీష, జిల్లా కోఆర్డినేటర్ విజయకుమారి, సైన్స్ అధికారి అప్పారావు,తహశీల్దారు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:*





వరంగల్-నల్గొండ-ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గురువారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావాలన్నా, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించబడాలన్నా, ఇప్పటి వరకు సాదించుకున్న హక్కులను పరిరక్షించుకోవాలన్నా రాజీలేని పోరాట పటిమ కలిగిన ఉద్యమ నాయకులు ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని భారీమెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, బలాష్టి రమేష్, మురళీకృష్ణ, ఎస్.కవిత, షేక్ యాకుబ్, చుంచు శ్రీశైలం, మంజుల, వెంకటేశ్వర్లు, ఉపేందర్, చీకటి ఉపేందర్, హుస్సెన్, సంజీవ, కిషన్, విష్ణువర్ధన్, కుమార్, రామలింగారెడ్డి, బిక్షపతి, ప్రవీణ్‌కుమార్, కృష్ణయ్య, బాలాజి, రవికుమార్, విజయ్, యాదగిరి, రమ్య, రహమాన్, ఫిరోజ్, విజయ్‌కుమార్, బాబు, భరత్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎడ్‌సెట్ - 2025 షెడ్యూల్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్రంలో టీజీ ఎడ్‌సెట్ - 2025 నోటిఫికేషన్ షెడ్యూల్‌ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలిలో జరిగిన మీటింగ్‌లో షెడ్యూల్ విడుదల చేశారు. మార్చి 10, 2025లో నోటిఫికేషన్ విడుదల చేసి, మార్చి 12 నుండి మే 13, 2025 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, జూన్ 1న ఆన్‌లైన్ విధానములో పరీక్ష నిర్వహిస్తామని టిజిఎడ్‌సెట్ 2025 కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, కేయూ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్‌లు ఆచార్య పురుషోత్తం ఆచార్య ఎస్.కె.మహమూద్ సెక్రెటరీ ఆచార్య శ్రీరామ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## గ్రూప్ ఇన్సూరెన్స్ అందజేత

*బయ్యారం,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:*



బయ్యారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులుగా సభ్యత్వం కలిగి ఉన్న వారికి ఇచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులను ఇటీవల బయ్యారం గ్రామ పంచాయతీకి చెందిన కుంట రాజబాబు మరణించడంతో వారికి రూ.50వేల గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులను గురువారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి చేతుల మీదుగా రాజబాబు భార్య కుంజ బాయమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, సహకార సంఘం సీఈవో అనూష, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనకు కృషిచేయాలి

### -మరిపెడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి

*మరిపెడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:*



ప్రభుత్వ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి నులిపురుగులను నిర్మూలిద్దామని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి అన్నారు. గురువారం మరిపెడ ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 10న జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా మండల పరిధిలోని 1-19మధ్య వయసు ఉన్న 20893మంది పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను వెయడం జరుగుతుందన్నారు. నులిపురుగులు ఉన్న పిల్లలు తరుచుగా కడుపునొప్పి, ఆకలి మందగించడం, చదువుపై శ్రద్ధతగ్గడం, రక్తహీనత, బరువు తగ్గడం, ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపించడం జరుగుతుందన్నారు. నులిపురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత అనీమియా ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమూర్తి, ఎంపిడివో కనకదుర్గ, ఎంఈవో గాదె అనితాదేవి, ఎంపివో సొంలాల్, టీచర్స్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, పద్మ, లక్ష్మి, ఆచార్యులు, అంగన్వాడి సూపర్ వైజర్, కార్యదర్శులు, ఆశాలు, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

*మహబూబాబాద్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, డిటిఎఫ్ మహబూబాబాద్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, డోర్నకల్ పోలీసుల ఆధ్వర్యంలో డోర్నకల్‌లోని హూన్యతండా, బోడ హట్యతండా, మహబూబాబాద్ మండలంలో గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఏడుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి 10మంది ముద్దాయిలపై కేసులు నమోదు చేయడంతో పాటు 46లీటర్ల సారాయి, 250కిలోల బెల్లం 1ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి వెయ్యి లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. కేసులు నమోదైన వ్యక్తులను తహశీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు జి.చంద్రశేఖర్, అశోక్, కిరిటి, డోర్నకల్ పోలీసులు పాల్గొన్నారు.

## కుల వివక్ష ఘటనపై అధికారుల విచారణ

**పునరావృతం కాకుండా అవగాహన**

ప్రభాతవార్త, నర్సింహులపేట,...



మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం జయపురంలో కుల వివక్షతకు గురిచేసిన ఘటనపై తహశీల్దార్ నాగరాజు,ఎస్సై సురేష్ గ్రామంలో గురువారం విచారణ చేపట్టారు.గ్రామంలో జరగనున్న సీతారామ,వేణుగోపాల స్వామి కల్యాణంలో భాగంగా దళిత యువకులు గుడికి రంగులు వేస్తున్న క్రమంలో గుడిలోకి వెళ్లి రంగుల డబ్బాలు తేవడానికి వెళ్తున్న క్రమంలో గర్భగుడిలోకి వెళ్ళవద్దని అనడంతో బుధవారం దళిత సంఘాలు,యువకులు పెద్ద మొత్తంలో ఆందోళన చేపట్టారు.అనంతరం తహశీల్దార్, పోలీస్ స్టేషన్ లలో తమకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు.దీంతో స్పందించిన అధికారులు గురువారం గుడి ముందు గ్రామస్థుల సమక్షంలో విచారణ చేపట్టారు.కులం పేరుతో ఎవరిని దూషించవద్దని అధికారులు గ్రామస్థులకు సర్దిచెప్పారు.అనంతరం రాజీ కుదిర్చి అందరూ కలసి గుడిలోకి వెళ్లి పూజలు నిర్వహించారు.

## విద్యార్థులు లక్ష సాధన దిశగా సాగాలి

నెల్లికుదురు ప్రభాతవార్త



విద్యార్థులు తాత్కాలికమైన విలాసాల వైపు మొగ్గుచూపుకుంటా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడానికి లక్ష సాధన వైపు ముందుకు సాగాలని నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల లో పదో తరగతి ఇంటర్నెట్ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించారు విద్యార్థులు తప్పుడు మార్గాల వైపు అడుగులేస్తున్నారని తమకు సమాచారం ఉందని ఈ సందర్భంగా తెలిపారు విద్యార్థుల ప్రవర్తన తీరుపై ప్రత్యేక దృష్టి సారించి వారి భవిష్యత్తును సరియైన మార్గంలో నిలపడానికి తాము విహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు విద్యార్థులు చదువుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధను కలిగి మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావు అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గుడుంబా స్థావరాలపై ఉమ్మడి పోలీసుల మెరుపు దాడులు

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 6*

మండలంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మరియు పోలీసుల సంయుక్త ఆపరేషన్ కొనసాగించారు ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ వీ బీ కమలహాసన్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్, వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు గూడూరు ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి మరియు కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు ఆధ్వర్యంలో మండలం లోని లాలు తండా, శివరాం తండా లో నాటు సారా తయారీ కేంద్రాలపై ఉమ్మడిగా దాడులు నిర్వహించారు ఈ దాడులలో 600 లీ. బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారాయిని 20 కిలోల బెల్లం రెండు కిలోల పటికి స్వాధీనం చేసుకొని లాలు తండా కి చెందిన ముగ్గురిపై కేసు నమోదు చేశారు అనంతరం తండా వాసులకు నాటు సారాయి తయారీ వాటి దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ మురళీధర్ రాజు మాట్లాడుతూ సారాయి తయారుచేసిన, రవాణా చేసినా, అమ్మినా అలాగే నల్ల బెల్లం అమ్మిన రవాణా చేసిన మారిన చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించారు గంజాయి డ్రగ్స్ లాంటి వాటి వలన యువత చెడిపోవద్దని ప్రజా జీవనంలో సన్మార్గంలో నడవాలని సూచించారు కాగా ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్న ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, ఎస్సై మురళీధర్ రాజులను సి ఐ బిక్షపతి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఇన్చార్జి ఎంపీడీఓ కిన్నర యాకయ్య**

నర్సింహులపేట,ప్రభాతవార్త



ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం వైద్యారోగ్య, విద్యాశాఖ అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని నర్సింహులపేట మండల పరిషత్ ఇన్చార్జి అధికారి కిన్నర యాకయ్య అన్నారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు.అన్ని విద్యాసంస్థలకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చైతన్య మాట్లాడుతూ నులి పురుగుల వలన కలిగే నష్టాల గురించి వివరించారు.ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాల్లో ఒకటి నుంచి 19 ఏళ్ల వయస్సు గల ప్రతి ఒక్కరికి మందులను అందజేయాలని అన్నారు. విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ వార్డెన్‌ను వాచ్‌మెన్‌ను సస్పెండ్ చేయాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

**బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్.**

*టేకుమట్ల ఫిబ్రవరి 06 ప్రభాతవార్త :*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఎస్సీ హాస్టల్ వార్డెన్, వాచ్మెన్ లను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, బహుజన సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. మూడు రోజులుగా కూలి పనులకు తీసుకపోతున్న పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యం చేసిన వార్డెన్ వాచ్ మేన్ సస్పెండ్ చేయాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించాలి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఈరోజు పంగిడిపల్లిగ్రామానికి చెందిన పురాణం భవాని కుమారుడు పురాణం సంతోష్ కుటుంబాన్ని సందర్శించి సంతోష్ ఆత్మ శాంతి కలగాలని నివాళులర్పించిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బుచ్చయ్య గౌడ్ మాట్లాడుతూ హాస్టల్లో చదువుకుంటూ విద్యార్థులు రోజువారిగా బడికి పోతున్నారా లేదా అనేది పర్యవేక్షణ చేయాల్సినటువంటి అధికారులు నిర్లక్ష్యం మూలంగానే సంతోష్ ఇతరులు పిలిస్తే పొలం పనులకు వెళ్లి వాగులో ఉన్నటువంటి చెక్ డ్యాంలో పడి చనిపోయినాడు కానీ ఈతకు వెళ్లి చనిపోయారని అనడం విడ్డూరంగా ఉంది రాత్రికి రాత్రే రెండు లక్షలు రూపాయలు మాట్లాడి దాన సంస్కారాలు చేయడం జరిగింది. ఈ చావుకు కారణమైన వారిని పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి వీళ్లపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా... ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ని డిమాండ్ చేస్తున్నాం. తక్షణమే విచారణ చేపట్టాలని హాస్టల్లో చదువుకుంటున్నటువంటి పిల్లల కోసం ప్రభుత్వం మెనూ చార్జీలు కూడా పెంచింది నిరుపేద దళిత పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండాలని మంచి భోజనాన్ని ఇచ్చింది ప్రభుత్వం కానీ దుర్మార్గం ఏమిటంటే లక్షల రూపాయలు జీతాలు తీసుకున్నటువంటి అధికారులు హాస్టల్లో స్థానికంగా ఉండకపోవడం వారానికి రెండుసార్లు మూడుసార్లు రావడం ఏ పిల్లవాడు ఏం చేస్తున్నాడు అనేది పర్యవేక్షణ చేయకపోవడం అసలు పిల్లలందరూ బడికి పోతున్నారా లేదని చూడకపోవడం ఇట్లాంటి నిర్లక్ష్యం మూలంగానే నిరుపేద దళిత విద్యార్థి ఈరోజు చనిపోవడం అనేది చాలా బాధాకరం ఇట్లాంటి మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే జిల్లా డిడి లోకల్ హాస్టల్స్ ను ప్రతి వారానికి ఒకసారి తనిఖీ చేయాలి కానీ వార్డెన్ చెప్పిందే వింటూ ఏ హాస్టల్లో కూడా జిల్లా డిడి తనిఖీ చేసిన దాఖలు కానరావడం లేదు అంటే పరోక్షంగా జిల్లా అధికారులు కూడా దీనికి ప్రధాన భాద్యత వహించాలి తక్షణమే నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకొని చట్టపరమైన కేసులు నమోదు చేసి ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# తొర్రూరు వార్త

## స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించాలని

నెల్లికుదురు,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



వచ్చే స్దానిక సంస్దల ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలని కోరుతూ స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్‌తో కలిసి పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను హైద్రాబాద్‌లో మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేసి,శాలువాతో సన్మానించినట్లు కాంగ్రెస్ పార్టీ నెల్లికుదురు మండలానికి చెందిన జిల్లా నాయకులు కాసం రంజిత్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీకి అండగా ఉండి సామాన్య కార్యకర్తలా పనిచేసామని,ప్రస్తుతం రాబోతున్న జడ్పిటీసి,ఎంపిటీసి.సర్పంచ్ ఎన్నికల్లో ఏ రిజర్వేషన్ తమకు అనుకూలంగా వచ్చినా సహాకరించి,అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు.

## డిజిటల్ పంటల నమోదు పరిశీలన : ఏడిఏ శ్రీనివాసరావు

నెల్లికుదురు,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త



మండలంలోని ఆలేరు రెవిన్యూ గ్రామంలో స్దానిక మండల వ్యవసాయ అధికారి యాస్మీన్ పర్యవేక్షణలో ఏఈఓ మణికంఠ నిర్వహిస్తున్న డిజిటల్ పంటల నమోదును గురువారం ఏడిఏ శ్రీనివాసరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2024యాసంగి పంటకు సంభందించిన పంటల వివరాలను,వ్యవసాయ అధికారులు సేకరిస్తూ నిర్వహిస్తున్న వివరాలను క్షుణంగా పరిశీలించి సంబంధిత వివరాలను పోర్టల్‌లో అన్‌లైన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు రైతులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



నెల్లికుదురు,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త

ఈ నెల 10న డివార్మింగ్ దినోత్సవంను పురష్కరించు కుని నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ చేయనున్నట్లు స్దానిక పిఎచ్‌సీ డా.శారధ తెలిపారు. గురువారం ఈ మేరకు పిఎచ్‌సీలో స్దానిక తహశీల్దార్ కోడిచింతల రాజు, ఎంపిడిఓ బాలరాజు ముఖ్య అతిదులుగా విచ్చేయగా టాస్కుఫోర్సు సమావేశం నిర్వహించారు. 2వ డా.రమ్య, ఐసిడిస్,ఎఎన్‌ఎం,వైద్య సిబ్బంది,అశావర్కర్లు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

గూడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మండలంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల గురువారం తనిఖీ చేసారు. గూడూరుతో పాటు మండలంలోని మచ్చర్ల, అపరాజుపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డిఎఓ నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. స్టాకు రిజిష్టర్లు, బిల్ బుక్కులు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయాధికారికి చూపించి అప్‌డేట్ చేయించాలని, ఎరువులను ఈ పాస్ యంత్రం ద్వారానే విక్రయించాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేను డిఎఓ పరిశీలించారు. ఈనెల 7 నుండి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో నిర్వహించనున్న అగ్రిపోలో ఆసక్తి గల రైతులు వెళ్లి పాల్గొనవచ్చన్నారు. డిఎఓ వెంట మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ పాల్గొన్నారు.

## డంప్‌యార్డును పరిశీలించిన డిపిఓ

గూడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో ఇంటి పన్నుల వసూలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నూరు శాతం పన్నుల వసూలు పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి అశోక్‌ను, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్‌యార్డు, వైకుంఠధామాలను డిపిఓ పరిశీలించారు. వీటి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. గ్రామంలో సేకరించిన తడి పొడి చెత్తలను వేరు చేసి డంప్‌యార్డుకు తరలించాలన్నారు. ప్లాస్టిక్ బయట కనబడకుండా డంప్‌యార్డులోనే వేయాలన్నారు. పారిశుద్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వేసవి వస్తున్నందున్న తాగునీటి వనరులపై దృష్టి కేంద్రీకరించాలని డిపిఓ ఆదేశించారు.

## డివార్మింగ్ డేకు సహకరించాలి

గూడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మండలంలో ఈనెలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని (ఎన్‌డిడి) విజయవంతం చేసే దిశగా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సహకరించాలని గూడూరు తహసిల్దార్ స్వేత, ఎంపిడిఓ వీరస్వామిలు కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల సమస్య నిరోధానికి చేపడుతున్న ఈ జాతీయ కార్యక్రమాన్ని భాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబు మాట్లాడుతూ ఈనెల 10న మొదటి విడతగా నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పంపిణీ చేయడం జరుగుతుందని, ఆరోజు మిగిలిపోయినవారు ఎవరైనా ఉంటే మళ్లీ ఈనెల 17న కూడా ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నులిపురుగు నివారణ మాత్రలను పిల్లలతో మింగించే విధంగా ఆయా విద్యా సంస్థల వారు సహకరించాలన్నారు. పిల్లలు తరచుగా చేతులను శుభ్రంగా కడుక్కునే విధంగా చూడాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఎమ్మీఓ రవికుమార్, ఎంపిఓ సత్యనారాయణ, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఐకెపి ఉద్యోగులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పిహెచ్‌సిల సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యాలయంలో అవగాహన సదస్సు

ఐనవోలు,ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల కస్తూర్బా బాలికల విద్యాలయంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్పోర్ట్స్ వీక్ లో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత మాట్లాడారు. అన్ని రంగాల్లో బాలికలు రాణించాలన్నారు. ఆటలు ఆడటం వలన పిల్లల్లో మనోవికాసంతోపాటు ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు. హెల్ప్ నెంబర్స్ గురించి చెప్పారు. 100,181,14567,1098 సేఫ్ అండ్ అన్సేఫ్ టచ్ గురించి వివరించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కోటగిరి సునీత ,పిడి వరికోటి జయశ్రీ,మానస పాల్గొన్నారు.

## మార్కెట్ కూలీలకు దుస్తులు ఇవ్వాలి

కేసముద్రం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త




కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ, కూలీ, దడువాయి, యార్డ్ క్లీనింగ్, బండ్ల హమాలీలకు అందివ్వాల్సి ఉన్న దుస్తులను వెంటనే అందజేయాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య రాము డిమాండ్ చేసారు. ఈమేరకు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ వీరికి గత సంవత్సరం ఇవ్వాల్సిన దుస్తులు ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సమగ్ర చట్టం కోసం హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు జిల్లా నాయకుడు తేజావత్ శోభన్, బొమ్మగాని వెంకన్న, బండి రాజు, ఉదరి వీరయ్య, కాను సూరయ్య, ఎన్ దూదయ్య, పి శ్రీను, ఎం ఉపేందర్, జె మంజుల, తార, ఈరమ్మ, హేమి, రంగమ్మ పాల్గొన్నారు.

## రైలు నుండి జారి పడి గాయాలు

కేసముద్రం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు నుండి జారిపడి ఓ విద్యార్థి తీవ్రగాయాలపాలైన సంఘటన మండలంలోని ఇంటికన్నె రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. హన్మకొండ మండలం పరకాల ప్రాంతానికి చెందిన కోగిల అరవింద్ (24) అనే డిఫార్మసీ విద్యార్థి ఖమ్మంలోని మ్యాక్స్ కాలేజిలో చదువుతున్నాడు. కాగా గురువారం ఉదయం ఖమ్మం నుండి వరంగల్‌కు వస్తూ శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న అరవింద్ ప్రమాదవశాత్తు రైలు నుండి జారి పడిపోయాడు. ఈ సంఘటనలో అరవింద్ ఎడమకాలు మోకాలు వరకు తెగిపోగా కుడి పాదంతో పాటు ఎడమచేయి వేళ్లు తెగిపోయి ట్రాక్ పక్కన పడి ఉండగా గుర్తించి 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించి ఆ తర్వాత మరో ఆసుపత్రికి తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## ఫిట్స్ తో రైతు మృతి

ఐనవోలు,ప్రభాతవార్త

బావి వద్దకు వెళ్లి రైతు పని చేస్తుండగా ఫిట్స్ రావడంతో మృతి చెందిన సంఘటన మండల కేంద్రం లో చోటు చేసుకుంది. ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కత్తుల బిక్షపతి(50)బుధవారం ఉదయం బావి వద్దకు వెళ్లి పని చేస్తుండగా ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో మొక్కజొన్న చేనులో పడి మృతి చెందాడు. ఈ క్రమంలో సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో ఆయన భార్య ఫోన్ చేసిన అందుబాటులోకి రాకపోవడంతో ఆమె కుమారుడు ఇంటి పక్కన వారితో కలిసి బావి వద్దకు వెళ్లి చూడగా కనబడలేదు. మళ్లీ ఇంటి చుట్టు పక్కల నలుగురు కలిసి బావి వద్దకు వెళ్లి మొక్కజొన్న చేనులో కలియ తిరగగా అప్పటికే కిందపడి మృతి చెందాడు. మృతుడికి గత ఐదు సంవత్సరాల క్రితం ఫిట్స్ రాగా మందులు సైతం వాడారని ఆయన భార్య ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు. మృతుడి భార్య కత్తుల కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య,ఒక కుమారుడు ఉన్నారు.

## బిఆర్ఎస్ నూ వీడి కాంగ్రెస్ పార్టీలో

### చేరిన జింకురాం తండా గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు

రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 6

ఈరోజు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాయపర్తి మండలం జింకురాం తండాకు చెందిన,బీఆర్ఎస్ పార్టీ,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు యాకుబ్ గారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న,సంక్షేమాలు,మరియు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో,తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్ స్టేట్ ఎస్సీ సెల్ కో కన్వీనర్ కందికట్ల రాజయ్య మండల ముఖ్య నాయకులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,మాలోతు సీతారాం,దేదావత్ రామ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య సర్వన్ , పిఏసిఎస్ డైరెక్టర్ మాలోతు దేవేందర్ , బూత్ కన్వీనర్ భూక్య వెంకన్న మాజీ వార్డు నెంబర్ మాలోత్ రవి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్,గుగులోతు యాకూబ్,గుగులోతు నిమ్మా పోతన,గుగులోతు సోమన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.




## డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభించిన ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్‌రావు

వర్ధన్నపేట, ప్రభాత వార్త:

వర్ధన్నపేట పట్టణంలో కృష్ణ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను గురు వారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్‌రావు ప్రారంభిం చారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఈ సందర్భంగా డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వహకులు రామకృష్ణ మాట్లాడుతూ.. హన్మకొండ, వరంగల్ పట్టణానికి వెళ్లాల్సిన అవసరం రాకుండా ఇక్కడే అన్ని రకాల పరీక్షలు తక్కువ ఖర్చుతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు గుజ్జ వీరన్న, ఎండీ అప్సర్, ఎల్లగౌడ్, శ్రీనివాస్, అక్బర్, సోహెల్, మహమ్మద్ బాబా ఖాదర్ వాలీ, యువకులు రంజిత్, శరత్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ను భర్త రఫ్ చేయాలి

ఐనవోలు,ప్రభాతవార్త

ఎమ్మెల్సీ పదవి నుండి చిం తపండు నవీన్ను వెంటనే భర్త రఫ్ చేయాలని రెడ్డి సంఘం మండల అధ్యక్షులు చింతల పూడి హరికృష్ణ రెడ్డి డిమాం డ్ చేశారు.ఇటీవల బహిరంగ సభలో రెడ్ల మనోభావాల ను తీసేలా రెడ్డి కులస్తులపై తీ న్మార్ మల్లన్న అనుచిత వ్యా ఖ్యలు చేసినందుకు గాను భేష్ శరత్ గా క్షమాపణ చె ప్పాలని డిమాండ్ చేశారు. గురువారం రెడ్డి సంఘం మం డల నాయకులు ఆధ్వర్యం లో ఎస్సై పస్తం శ్రీనివాస్ కి ఫి ర్యాదు చేశారు.ఈ సందర్భం గా ఆయన విలేకరులతో మా ట్లాడుతూ కులాలలో ఘర్షణ లు సృష్టించే విధంగా తీన్మార్ మల్లన్న వాక్యానించడం సరైం ది కాదన్నారు.కాంగ్రెస్ పార్టీ లో మల్లన్న సభ్యత్వాన్ని ర ద్దుచేసి, ఎమ్మెల్సీ పదవి నుండి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు.తీన్మార్ మల్లన్న క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని శాసనమం డలి చైర్మన్,పిసిసి అధ్యక్షుల కి ఈ సందర్భంగా విజ్ఞప్తి చే శారు.దమ్ము ధైర్యం ఉంటే తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి తిరి గి పోటీ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రెడ్డి సంగం మండల నాయకులు ఉన్నారు

## సమ్మె కరపత్రం విడుదల చేసిన ఆర్టీసీ జాక్

ఫిబ్రవరి 6, ప్రభాతవార్త బాలసముద్రం

:06.02.2025 గురువారం రోజున హైదరాబాద్ సెంట్రల్ బస్ స్టేషన్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రం విడుదల చేసినట్లు జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న వైస్ చైర్మన్ ఎం థామస్ రెడ్డి మాట్లాడుతూ 27 జనవరిన సమ్మె నోటీసు ఇచ్చామని ఇప్పటివరకు యాజమాన్యం నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని,లేబర్ కమిషనర్ కూడా ఈ సమ్మెపై వెంటనే స్పందించి యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి పిలవాల్సింది పోయి 10 రోజులు దాటిన ఇంకా చోద్యం చూస్తున్నారని ఇదే పరిస్థితి కొనసాగితే లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం పెట్టడానికి కూడా జేఏసీ వెనకాడ బోదని హెచ్చరించారు ఈరోజు ఈ యొక్క ప్రభుత్వం గత ప్రభుత్వం నియంత విధానాలే అమలు చేస్తున్నట్టు కనిపిస్తుందని ప్రజాపాలన పేరుకే పెట్టారనే అనుమానం కలుగుతుందని తెలిపారు ఒకటే మేము మా గౌరవ ఎండి గారికి విన్నవిం చుకుంటున్నాం స మ్మె నోటీసులో పేర్కొన్న డిమాండ్లను న్యాయబద్ధమైనవే నని మీరు భావిస్తే వాటిని ముందుగా పరిష్కరించి తర్వాత కార్మికుల ముందుకు వస్తే బాగుంటుందని, ఇప్పుడు కేవలం వారిని భయపెట్టడానికి వారిని పక్కదారి పట్టించడానికి మాత్రమే జూమ్ మీటింగ్, గేట్ మీటింగ్ లు చేపడితే కార్మిక వర్గం ఎవరి మాటలు నమ్మే స్థితిలో లేరని, మీ అధికారుల నిత్య వేధింపు ల వల్లే కార్మికులంతా "నివురు గప్పిన నిప్పు" వలె ఉన్నారని గతంలో యాజమాన్య చేపట్టిన కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టినట్లుగానే ఇప్పుడు కూడా తిప్పి కొట్టడానికి కార్మిక వర్గం అంతా వందకు 100 సిద్ధంగా ఉందని అన్నారు. రేపు టీజేఎంయు యూనియన్ సమ్మె నోటీస్ ఇస్తున్నందుకు వారికి జేఏసీ పక్షాన అభినందలు తెలియజేస్తున్నాము, మిగతా సంఘాలు కూడా సమ్మె నోటీస్ ఇచ్చి కార్మిక ఐక్యతను చాటుతారని ఆశిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో జేఏసీ కోశాధికారి తీయాదయ్య, శ్రీనివాస్, జి. రాములు, జీఆర్ రెడ్డి, ఆర్ఎన్ రెడ్డి, ముత్యాలు, సునీత, మానస, రవీందర్, సాయిలు, కిరణ్ బిక్షపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. .

# ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద గురువారం పరిశీలించారు. వైద్య కళాశాలలో విద్యార్థులను మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను గురువారం కలెక్టర్ సందర్శించి ఆసుపత్రి ఆవరణంతో పాటు కళాశాల లెక్చర్ హాల్, హస్టల్ యందు పర్యటించి వైద్య విద్యార్థులతో మాట్లాడి వారికి అంతుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది సంబంధ అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడే ఏర్పాటు చేయనున్నట్లు



హాస్పిటల్ యందు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యలు చేపడుతామని అన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణలోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్(టివివిపి) ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాలతో పాటు వైద్య కళాశాలలో పూర్తి స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లపై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్‌దాస్, ప్రొ.రమేష్ పాల్గొన్నారు.

# థాయిలాండ్ మాజీ ప్రధానిని కలిసిన పడిదెల నవీన్

**-పలు వ్యాపార అంశాలపై జరిగిన చర్చ**

నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త





మండలంలోని ముత్తోజిపేట గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పడిదెల నవీన్ కుమార్ థాయిలాండ్ మాజీ ప్రధానమంత్రి తక్సిన్‌షినవత్రా కలిసి పలు వ్యాపార అంశాలపై చర్చించారు. నవీన్‌కుమార్ హైదరాబాద్‌లో పిహెచ్ఎస్ (ప్రాజెక్ట్స్ ప్రై.లిమి) సంస్థకు ఎండిగా వ్యవహరిస్తు న్నారు. ఈ సందర్భంగా థాయిలాండ్‌కు వెళ్లిన నవీన్‌కుమార్ ప్రస్తుత ప్రధానమంత్రి పెటోంగ్‌థాన్‌సినవత్ర తండ్రి అయిన మాజీ ప్రధాని థక్సిన్ సినవత్రతో పాటు ప్రముఖ సినీ నటుడు, సామాజిక వేత్త సోనుసూద్‌లతో కలిసి పలు వ్యాపార అంశాలపై చర్చించినట్లు నవీన్‌కుమార్ తెలిపారు.

# కుంభాభిషేకం మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ కహభూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి పుణ్య క్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగే మహా కుంభాభిషేకం మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 7 నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న మహా కుంభాభిషేకం మహోత్సవాల రోజు వారి కార్యక్రమాల షెడ్యూల్ ను గురువారం ఆయన ప్రకటించారు. మహా కుంభాభిషేకం మహోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. స్వామి వారి తీర్థ ప్రసాదాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భద్రతా పరమైన చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య ఏర్పాట్లను పటిష్టంగా అమలు



చేసేందుకు అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. 42 సంవత్సరాలు తరువాత జరుగుతున్న అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహోత్సవాలను సమన్వయంతో విజయ వంతం చేయాలని సూచించారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మహోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. మహోత్సవాలకు విచ్చేయు భక్తులు జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనలు పాటించాలని ఆయన సూచించారు. చుట్టుప్రక్కల జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన బందోబస్తు, రద్దీ నియంత్రణ, వాహనాలు పార్కింగ్ వంటి చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

# సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ**

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

రాబోయే బల్దియా బడ్జెట్ కోసం సమగ్ర సమాచారంతో రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బడ్జెట్ రూపకల్పన పై బుధవారం ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని బడ్జెట్ రూపకల్పనలో పాటించాల్సిన విధి విధానాల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బడ్జెట్ రూపకల్పనలో భాగం గా 18 జనవరి రోజున సమాచారం అందజేత పై సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని అందుకు అనుగుణంగా ఆయా విభాగాలు వాస్తవ సమాచారం అందజేసి బడ్జెట్ రూపకల్పనకు సహకరించాలని, 2024 25 బడ్జెట్ సమాచారాన్ని దృష్టి లో కార్పొరేషన్ అవసరాలకు అనుగుణంగా 202526 ముందస్తు అంచనాలతో (రివైజ్డ్) ఆదాయ వ్యయ అంచనాల తో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని అదనపు కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లు అన్ని విభాగాల నుండి బడ్జెట్ సంబంధిత సమాచార సేకరణ చేసి సమన్వయం తో బడ్జెట్ ప్రతిని రూపొందించాలని మొత్తం బడ్జెట్ లో 10 గ్రీన్ బడ్జెట్ కు కేటాయింపులు చేయాలని మున్సిపల్ చట్టం2019 లో పొందుపరచడం జరిగిందని అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉండాలని ప్రీ బడ్జెట్ సమావేశం ఏర్పాటు కు అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్ కు లేఖ రాయాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున బడ్జెట్ సమావేశం నిర్వహణకు ఎన్నికల కమిషనర్ (ఈ సి ఐ) అనుమతి కోసం లేఖ రాయాలని బడ్జెట్ లో ప్రభుత్వ పథకాల నమోదుకు జీ హెచ్ ఎం సి వంటి గ్రేటర్ కార్పొరేషన్ లలో ఎలాంటి విధానాలు పాటించి బడ్జెట్ లో పొందుపరుస్తు న్నారో అవగాహన ఏర్పరచుకోవాలని కమిషనర్ అన్నారు. అదనపు కమిషనర్ జోనా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి బయాలజిస్ట్ మాధవ రెడ్డి ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్లు జి,రవీందర్, ప్రసన్నరాణి ,రాజేశ్వర్ హెచ్ వో లు రమేష్ లక్ష్మారెడ్డి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ ఈ ఈ లు సుపరిండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఎగుమతులను ప్రొత్సహించడానికి ప్రణాళిక సిద్ధం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా నుండి ఎగుమతులను ప్రొత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఉత్పత్తి అయ్యే రెడ్ చిల్లి, గ్రైనేట్, రైస్ తదితర ముడిసరుకుల ఎగుమతులను పెంచడానికి పరిశ్రమల శాఖ వ్యాపారులు కృషిచేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ వ్యాపారాలైన రైస్, ఫామాయిల్, మిర్చి పంట ఉత్పత్తులు ఎగుమతి చేయాలని జిల్లాలో 70రైస్ మిల్లులు, 11స్టోన్‌క్రషర్ మిల్లులు, 3 చిల్లి ప్రాసెసింగ్ యూనిట్స్, 6 కాటన్ జిన్నింగ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 5కోల్డ్ స్టోరేజ్‌లు, 50గ్రైనెట్ మైనింగ్ ద్వారా వ్యాపార అభివృద్ధి చేయాలని, జిల్లా ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే ట్రేడ్ ఫెయిర్‌లలో ప్రదర్శిం చాలని తెలిపారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ, డిజిఎఫ్‌టి కెవి ఎస్ శైలజ, జిల్లా పరిశ్రమల అధికారి శీలం శ్రీమన్నారాయణ రెడ్డి, డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ విజయ నిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎడి మైనింగ్ వెంకటరమణ, డిహెచ్ఓ మరియన్న, రైస్ మిల్లర్ల వ్యాపారులు పాల్గొన్నారు.

# ఎస్‌టిపిల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించండి

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు**

**పి ప్రావిణ్య డా. సత్య శారద..**

**యూ జీ డి ప్రాథమి కసర్వే పవర్**

**పాయింట్ ప్రజెంటేషన్**

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

ఎస్‌టిపిల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య డా. సత్య శారద అన్నారు. గురువారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయం లోని మినీ సమావేశమందిరంలో బల్దియా ఆధ్వర్యం లో " అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగు నీటి నిర్వహణ వ్యవస్థ, ఎస్ టీ పి ల ఏర్పాటు కోసం స్థలాల గుర్తింపు" పై అధికారులు, కన్సల్టెన్సీ లతో జరిగిన సమన్వయ సమావేశంలో పై ఎన్ కే బిల్డ్ కాన్ ప్రైవేటు లిమిటెడ్ కన్సల్టెంట్ ప్రతినిధుల చే ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో కలెక్టర్ల తో పాటు కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ఇరు జిల్లాలకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని సమీక్షించారు. వరంగల్ మహా నగరంగా పాలక సంస్థ పరిధిలోని 2055 సంవత్సరం వరకు సుమారు 21.31 లక్షల జనాభాకు ఆవసరమయ్యే ప్రణాళికలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాథమిక సర్వేను నిర్వహించినట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని. అందుకుగాను 9 జోన్లను ఏర్పాటు చేసి, ప్రతి జోన్లో సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు ఆయా ప్రాంతాల్లో అవసరమైన స్థలం గురించి కన్సల్టెన్సీ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ సర్వేలో ఎస్టీపీల కొరకు స్థలాల ఫీజిబిలిటీని సంబంధిత రెవెన్యూ అధికారులు బృందాలను ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయిలో ఆయా స్థలాలను పరిశీలించి త్వరితంగా ఎంపిక చేయాలన్నారు.ఆయా మండలాల పరిధిలో సాధ్యపడకపోతే మరో ప్రాంతాన్ని అధికారులు గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస ఈ శ్రీనివాసరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, రాథోడ్ రమేష్, కూడా సిపిఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ రవీందర్ రాధాకర్ ఇరిగేషన్ అధికారి సీతారాం, ఈఈ లు తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

